
# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 04, జూన్ 2025 | 16 పేజీలు









# రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

## భూభారతితో భూసమస్యల శాశ్వత పరిష్కారం : కలెక్టర్ పమేలా

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని, భూ సమస్యలు ఉన్న ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.

9లో..






## ఏసిబి వలలో ఇంచార్జ్ తహసీల్దార్..

### పదివేల రూపాయల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన వైనం

### ఇద్దరిపై కేసు నమోదు



3లో..

## పరేడ్‌లో పారమిత పాఠశాల స్కౌట్ విద్యార్థులు



8లో..

## పట్టణ అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

### అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

### నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### అధికారులు ప్రతిరోజు తనిఖీలు చేయాలి

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్



16లో..










## నిరుపేదల స్వంతింటి కలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదల సొంతింటి కలను నిజం చేస్తున్న ఘనత రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే కాంగ్రెస్ ప్రభుత్వానిది అంటూ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ టోనీ పేర్కొన్నారు.ఈ మేరకు నర్సింహులపల్లె గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోసి అధికారులు,నాయకులు ప్రారంభించారు.ఈ సందర్భంగా టోనీ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన జిల్లా ఇంచార్జ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి లబ్దిదారుల తరపున కృతజ్ఞతలు తెలుపడం జరిగిందన్నారు.ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం అందిస్తోందని, నిర్మాణాలకు ఇసుకను ఉచితంగా సరఫరా చేస్తామన్నారు.లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను చేపట్టి పనులను వేగవంతం



చేసి ఇందిరమ్మ ఇంటి కలను సాకారం చేసుకోవాలని పిలుపునిచ్చారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూముల పేరిట దోచిడికే తెర లేపారని,ప్రజా ప్రభుత్వంలో అటువంటి వాటికి తావు లేదని వెల్లడించారు.ఇందిరమ్మ ఇళ్ల మంజూరైన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నేరెళ్ళ ప్యాక్స్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సత్తు శ్రీనివాస్ రెడ్డి,ఏఎంసి డైరెక్టర్ పరశురాములు,కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు మల్లేశం యాదవ్, కటకం రాజశేఖర్,జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ తిరుపతి,కిషన్,ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ

గంభీరావుపేట, ప్రభాతవార్త

గంభీరావుపేట మండల కేంద్రంలో మంగళవారము ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు హమీద్ అధ్యక్షతన మంజూరైన ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల కేంద్రంలో ఇల్లు లేని 106 మంది లబ్దిదారులకు ఇంటి నిర్మాణ పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఇండ్లు రానివారు అధైర్యపడవద్దని కాంగ్రెస్ ప్రభుత్వము వారి వెన్నంటే ఉండి ఇండ్లు మంజూరు చేసే కార్యక్రమం చేపడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ ఎస్ ప్రభుత్వం అప్పుల ఊబిలోకి తీసుకెళ్ళరా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలోని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గము అహర్నిశలు కృషి చేస్తూ ఒకవైపు అప్పులు చెల్లిస్తూ



మరోవైపు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ ప్రజల సంక్షేమం వైపు కృషి చేస్తుందన్నారు. మంజూరైన ఇండ్ల లబ్దిదారులు త్వరిగతిన పనులు పూర్తి చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, ఏ ఈ భవ్య లతోపాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు లబ్దిదారులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో ప్రజల వద్దకు భూ భారతి

వీర్నపల్లి ప్రభాత వార్త:



మండలంలోని అడవిపదిర గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంతప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు పరుస్తున్న భూ భారతి కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులకు అర్జీదారుల నుండి విశేషస్పందన వస్తుంది గ్రామాలలో ప్రజలు భూములకు సంబంధించిన సమస్యలను అధికారులకు తెలియజేస్తూ దరఖాస్తులు చేసుకుంటున్నారు ఇట్టి రెవెన్యూ సదస్సులో ఎమ్మార్వో ముక్తార్ పాషా,ఏ ఎం సి డైరెక్టర్ పని నర్సింగం, మండల సేవాదళ్ అధ్యక్షులు లక్కం బాబు,ఉత్తం అంజయ్య రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు ఉన్నారు

## రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలి.

ఓదెల ప్రభాతవార్త.

ఓదెల మండలంలోని నాంసానిపల్లి, శానగొండ గ్రామాలలో మంగళవారం రెవెన్యూ సదస్సులను తహసిల్దార్ ధీరజ్ కుమార్ ప్రారంభించారు ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ భూభారతి చట్టం కింద భూ సమస్యలు పరిష్కారం కోసం నాంసాని పల్లి లో 34, శానగొండ లో 116 అర్జీలు వచ్చాయని అదేవిధంగా భూ సమస్యలు ఉన్న రైతులు అర్జీతోపాటు సంబంధించిన ధ్రువపత్రాలు అప్లికేషన్ ద్వారా రెవెన్యూ సదస్సులో ఇవ్వాలని అలాగే బుధవారం ఒక్కరోజు కొమ్మర లో, కొలనూర్ లో రెండు రోజులు నిర్వహించే రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ ధీరజ్ కుమార్ తెలిపారు




## ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం.

ఓదెల ప్రభాతవార్త



ఓదెల మండల కేంద్రం లో నీ రైతు వేదిక లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం అనే కార్యక్రమం వ్యవసాయ శాఖ తోపాటు వ్యవసాయ విశ్వవిద్యాలయం తెలంగాణ ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి వ్యవసాయ శాస్త్ర వేత్త విజయ భాస్కర్ అలాగే మండల వ్యవసాయ అధికారి బి భాస్కర్ పాల్గొని రైతులకు వరిలో కె ఎన్ ఎం 7715, కె ఎన్ ఎం 12510, కె ఎన్ ఎం118, కె ఎన్ ఎం 1638 అనే రకాలు అలాగే పెసర లో ఎం జి జి 295 అనే రకాన్ని రైతులకు ప్రతి రెవెన్యూ గ్రామానికి మూడు విత్తన కిట్ల చొప్పున రైతులకు అందచేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతు సోదరులు ప్రభుత్వం చేపట్టిన ఈ నాణ్యమైన విత్తనాల సరఫరా ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతు స్థాయి లో అధికారులు శాస్త్రవేత్తలు సలహాలు సూచనల తో రైతు స్థాయి లో నీ నాణ్యమైన విత్తన ఉత్పత్తి చేసుకోవచ్చు అని ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు మండలం లో 11 రెవెన్యూ గ్రామాలకు గాను 22 వరి 11 పెసర విత్తన మినీ కిట్ పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ శాస్త్రవేత్త విజయ భాస్కర్, మండల వ్యవసాయ అధికారి భాస్కర్, వ్యవసాయ విస్తరణ అధికారులు మోనిక రైతులు పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వివాహానికి క్వింటాల్ బియ్యం అందజేత

ఎద్దపల్లి, ప్రభాతవార్త. పెద్దపల్లి చీకురాయి రోడ్డు 9వ వార్డులో నివసించే నిరుపేద కుటుంబం నర్మెట్ల రవి కూతురు వేదశ్రీ వివాహంకు విజ్ఞన్న యువసేన నిర్వాహకులు అల్లం వినోద్ రెడ్డి మంగళవారం క్వింటాల్ బియ్యాన్ని అందజేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలో నిరుపేదల వివాహానికి విజ్ఞన్న యువసేన ముందుంటుందని, పెద్దపెల్లి ఎమ్మెల్యే విజ్ఞన్నపై అభిమానంతో నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్టవేనా మహేష్, మొట్టపూటల రవి గౌడ్, సంతోష్, రాజు, ఎండి.ముజాహిద్ పాషా, సాయి, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు నాణ్యమైన విత్తనాలు వాడాలి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

రైతులు మేలు రకం విత్తనాలు వాడాలని శాస్త్ర వేత్త సి హెచ్ రమేష్ పేర్కొన్నారు. కళాశాల శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన విత్తన పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. రెవెన్యూ గ్రామాలలోని ప్రతి గ్రామానికి 3 నుండి 5 మంది అభ్యుదయ రైతులకి వరి పంటలో జగిత్యాల వరి 1 మరియు వరంగల్ 915, ఎం జి జి 295 పెసర రకానికి చెందిన నాణ్యమైన విత్తనాలను అందించారు.ఈ సందర్భంగా రైతులు నాణ్యమైన విత్తనాన్ని తమ పొలాల్లో తయారు చేసుకొని అదే విత్తనాన్ని రెండు నుండి మూడు సంవత్సరాల వరకు వాడుకోవచ్చని సూచించారు. అనంతరం రైతులు వ్య వసాయ శాస్త్రవేత్తలతో మరియు అధికారులతో పంటకు సంబంధించిన విషయాలపై చర్చించి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదములో యువకుని మృతి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలములోని సోమారంపేట గ్రామానికి చెందిన యువకుని మృతి గ్రామస్తులను కలచి వేసింది.చిన్న నాడే తండ్రిని కోల్పోయిన నిరుపేద కుటుంబానికి చెందిన యువకుడు గొట్టం నవీన్(23) టాటా ఎస్ వాహనములో సోమవారం మామిడికాయల లోడుతో నిజామాబాద్ జిల్లాకు వెళ్లినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. జిల్లాలో లోడును దింపి తిరుగు పయనమ య్యాడు. జిల్లా టోల్ గేట్ వద్ద అర్ధ రాత్రి తన వాహనాన్ని లారీ ఢీ కొట్టడంతో నవీన్ అక్కడికి అక్కడే మరణించారని తెలిపారు. పేద కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు.

## మృతుని కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన మృతుడు దాసరి లక్ష్మణ్ కుటుంబానికి మంగళవారం నిత్యావసర సరుకులు అందించారు. గత కొద్ది రోజుల క్రితం పిడుగు పాటుకు గురై మరణించిన లక్ష్మణ్ కుటుంబ సభ్యులను బి ఆర్ ఎస్ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు ఒరుపుల రాములు యాదవ్ కలిసి 25 కేజీల బియ్యం,5 కేజీల వంట నూనె అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పత్రి అంజయ్య యాదవ్, ముద్దాల మల్లయ్య యాదవ్, దాసరి మల్లేశం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వరుడి వివాహానికి నగదు సహాయం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ఇల్లంతకుంట మండలంని పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద వరుడి వివాహానికి కాంగ్రెస్ నాయకుడు మంగళవారం నగదు అందించారు. గ్రామానికి చెందిన బంగారి మల్లేశం పెళ్లికి అదే అదే గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త, కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కేతిరెడ్డి నవీన్ రెడ్డి స్పందించి తనవంతుగా 10 వేల రూపాయల నగదు అందజేశారు. పేదలకు ఎల్ల వేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## హనుమాన్ ఆలయ నిర్మాణానికి విరాళం

వీర్నపల్లి ప్రభాత వార్త:

మండలంలోని ఎర్రగడ్డ తండా గ్రామానికి చెందిన కానిస్టేబుల్ ఉద్యోగి బానోత్ దినేష్ కుమార్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ ఆలయ నిర్మాణానికి 10116 రూపాయలు విరాళం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా దినేష్ కుమార్ ను ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు శాలువాతో సన్మానం చేస్తూ భగవంతుని ఆశిస్సులు ఎల్లప్పుడూ తోడు ఉండాలని కోరారు



# ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్రంలోనే పెద్దపల్లి జిల్లా నెంబర్ వన్

**-రైతులపై ముసలి కన్నీరు కారుస్తున్న హరీష్ రావు, కేటీఆర్, కవిత**

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్రంలోనే పెద్దపల్లి జిల్లా నెంబర్ వన్ నిలిచిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్కె గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా వడ్ల కొనుగోలు 329 కేంద్రలను ప్రారంభించగా, ఇప్పటి వరకు 328 కేంద్రాలల్లో వడ్ల కొనుగోలు పూర్తి చేసుకోవడం జరిగిందని, మొత్తం కొనుగోలు 396805.664 మెట్రిక్ టన్నులు కొనుగోలు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా పాడి కొనుగోలు 178 కేంద్రలను ప్రారంభించగా, ఇప్పటి వరకు 178 కేంద్రాలల్లో పాడి కొనుగోలు పూర్తి చేసుకోవడం జరిగిందని, మొత్తం పడి కొనుగోలు 216982.660 మెట్రిక్ టన్నుల పాడిని కొనుగోలు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2022 2023 సీజన్లో రైతులకు చెల్లించిన డబ్బులు 24శాతం మాత్రమే అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దపల్లి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేస్తూ ఎప్పటికప్పుడు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తూ 93 శాతం పూర్తి చేసామని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి పెద్దపల్లి జిల్లా రైతుల ఖాతాలో డబ్బులు జమ చేసి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. రైతులను మోసం చేసిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. రైతులను రాజు చేయాలన్నదే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి చౌహాన్‌తో మాట్లాడిరచి ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలో పంటలు ఆలస్యంగా పండటం జరుగుతుందని, కావున సన్నధాన్యనికి బాయిల్డ్ ఇవ్వాలని కోరడం జరిగిందని తెలిపారు. రైతులపై హరీష్ రావు, కేటీఆర్, కవిత ముసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. ఇక బీజేపీ నాయకులు రైతులపై చూపే ప్రేమ దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ౖచెర్మన్లు ఈర్ల స్వరూప, మినుకాల ప్రకాష్ రావు, సింగిల్ విండో ౖచెర్మన్లు ఆళ్ల సుమన్ రెడ్డి, చింతపండు సంపత్, రాంచంద్రరెడ్డి, కుర్రమల్ల రెడ్డి, నూగిల్లా మల్లన్న, భూత గడ్డ సంపత్, సయ్యద్ మస్రుత్, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, ధనాయక్ దామోదర్ రావు, అరె సంతోష్, సమా రాజేశ్వర్ రెడ్డి చిలుక సతీష్, బొజ్జ శ్రీనివాస్, బొంకురి అవినాష్, బొడ్డుపల్లి శ్రీనివాస్, జడల సురేందర్, జగదీష్, అస్లాం, తూముల సుభాష్, తిరుపతి రావు, నాంసాని శ్రీనివాస్, వెంకటేష్, మహేష్, రెడ్డి రజినీకాంత్, కర్ణాకర్ తదితరులున్నారు.

# ఎసిబి వలలో ఇంచార్జ తహసీల్దార్

**-భూమి రిజిస్ట్రేషన్ కు డబ్బులు డిమాండ్**

**-ప్రైవేటు డాక్యుమెంట్ రైటర్ ద్వార డబ్బులు తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు**

**-రూ.10వేలు నగదు పట్టివేత**

**-ఇద్దరిపై కేసు నమోదు**

**-కరీంనగర్ ఎసిబి డిఎస్పీ విజయకుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

భూమి రిజిస్ట్రేషన్ విషయమై తాహసిల్దార్, ప్రైవేట్ డాక్యుమెంటరీ రైటర్ డబ్బులు డిమాండ్ చేయగా బాధితుడు లంచం ఇస్తుండగా కరీంనగర్ ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న సంఘటన జగిత్యాల జిల్లా రాయికల్ తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం చోటుచేసుకుంది. కరీంనగర్ ఎసిబి డిఎస్పి విజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల రాయికల్ మండలంలోని సింగరావుపేట గ్రామ శివారులోని ఒక ఎకరంరెండున్నర గుంటల వ్యవసాయ భూమిని గ్రామానికి చెందిన గజ్జార్ల రవి గౌడ్ అనే రైతు ఇతరులకువిక్రయించాడు. అట్టి భూమిలో కొంత భూమి కెనాలు వెళ్లుతుందని రిజిస్ట్రేషన్ చేయడం చాలా కష్టంగా ఉంటుందని చెప్పి ఇంచార్జ తహసీల్దార్ జటంగుల గణేష్, ప్రైవేటు డాక్యుమెంట్ రైటర్ ఎండి ముజాఫర్ ద్వారా రూ.15వేల డిమాండ్ చేశారని పేర్కొన్నారు ప్రైవేటు డాక్యుమెంట్ రైటర్



ద్వారూ.10వేలు ఇచ్చేందుకు అంగీకారం కుదిరింది. దీంతో బాధితుడు రవి గౌడ్ మంగళవారం రిజేష్టషన్ కు వచ్చి. రూ.10వేలు మధ్యవర్తి ముజఫర్ ద్వార తీసుకుంటుండగా రెడ్ హైండెడ్గా ఇంచార్జి తహసీల్దార్ గణేషను పట్టుకున్నట్లుతెలిపారు. ఇరువురిపై కేసు నమోదు చేసి రిమాండుకు పంపుతున్నట్లు ఎసిబి డిఎస్పీ విజయ్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ అధికారులు లంచం అడిగితే ఎసిబి టోల్ ఫ్రీ నెంబర్ 1064కు లేదా వాట్సాప్ నెంబర్9440446106 ద్వారా ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు.

## గుడుంబా స్థావరం ధ్వంసం చేసిన పోలీసులు

**-ఒకరిపై కేసు: ఎస్సై రమేష్**

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల లోని కొలనూరు గ్రామం లో గుడుంబా స్థావరంపై రైడ్ చేసి 500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 5 లీటర్ల గుడుంబా ను పట్టుకొని దానిని తయారుచేసిన బోదాసు పద్మ భర్త సదయ్య 40 కులం వడ్డెర కొలనూరు గ్రామం అనే ఆమెపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పొత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ గుడుంబా తయారుచేసిన అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అలాగే గ్రామాలలో పేకాట, కోడి పందాలు ఆన్లైన్ బెట్టింగులు, క్రికెట్ బెట్టింగ్, బహిరంగ ప్రదేశంలో జూదం, మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే పోత్కపల్లి ఎస్ఐ నెంబర్ 8712656514కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అం దించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు ఈ రైడ్ లో పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తో పాటు, హెడ్ కానిస్టేబుల్ కిషన్, కానిస్టేబుల్స్ రాజేందర్ రాము లు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం దొంగతనం పై కేసు నమోదు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

వారసంత వద్ద నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు తీసుకెళ్లిన సంఘటన జమ్మికుంట పట్టణంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... మండలంలోని మాచనపల్లి గ్రామానికి చెందిన కాశవీన తిరుపతి జమ్మికుంట పట్టణంలో మంగళవారం జరిగే వారసంతకు తన గొర్రెని అమ్ముకోవడానికి వచ్చి తన ద్విచక్ర వాహనం (ఫ్యాషన్ ప్రో ఏపి 15 బిడి 1325)ను వారసంత సమీపంలో పెట్టినట్లు చెప్పారు. తన పని ముగించుకొని తిరిగి వచ్చి చూసేసరికి తన ద్విచక్ర వాహనం తను పెట్టిన స్థానంలో ఉండకపోవడంతో చుట్టుపక్కల మొత్తం వెతికి చూసిన తన ద్విచక్ర వాహనం కనిపించకపోవడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ద్విచక్ర వాహన విలువ సుమారు రూ. 30 వేలు ఉంటుందని అన్నారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## హత్య నిందితుడు అరెస్ట్

**-హత్య చేయడానికి ఉపయోగించిన కారు స్వాధీనం**

చందుర్తి, జూన్ 3: ప్రభాతవార్త:



మద్యం సేవించి తల్లిని వేధిస్తున్నాడని కక్ష గట్టి తండ్రిని హత్య చేసిన సంఘటనలో నిందితున్ని మంగళవారం చందుర్తి పోలీసులు అరెస్టు చేశారు. చందుర్తి పోలీస్ స్టేషన్ లో మంగళవారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అంజయ్య హత్య కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలో దేవునితండా కు చెందిన జాటోత్ తిరుపతి తన భార్యతో తరుచు గొడవ పడుతుండేవాడని పలుమార్లు హెచ్చరించిన మారకపోవడంతో కుమారుడు హత్య చేశాడు ఈ నెల 2 న మధ్యాహ్నం సమయంలో రాజేష్ తండ్రి తిరుపతి మళ్లీ తన భార్య తో గొడవపడుతున్నాడని సమాచారం అందడంతో, ఆవేశంతో రాజేష్ తన కారులో తన ఇంటికి వస్తుండగా తండ్రి తిరుపతి రోడ్డుపై నిల్చోని ఉండగా, తరచు ఇలాగే గొడవలు చేస్తున్నాడని కక్ష గట్టి తన కారుతో తన తండ్రి ని బలంగా డికొట్టి తిరుపతి పైకి పలుమార్లు కారును ఎక్కించగా స్పృహ తప్పి రక్తం మడుగులో పడిపోయాడు. స్థానికులు అంబులెన్స్ లో వేములవాడ ఏరియా హాస్పిటల్ తరలించగా అప్పటికి మృతి చెందినట్లు డాక్టర్ లు పేర్కొన్నారు. తన తండ్రిని కక్ష పూరితంగా హత్య చేసిన రాజేష్ ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించి కారును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసును త్వరగాతిగా విచారించి నేరస్తుడైన రాజేష్ కు కోర్ట్ ద్వారా శిక్ష పడేలా కృషి చేస్తానని చందుర్తి సిఐ తెలిపారు.

## బావిలో దూకి మహిళ ఆత్మహత్య

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో ఓదెల గ్రామస్తులైన మార్క కొమురక్క తండ్రి పోశాలు 49 అను ఆమెకు వివాహము జరిగి విడాకులై ఇంటి వద్ద ఉంటుంది రెండు సంవత్సరాల నుంచి పక్షవాతం వ్యాధితో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది మంగళవారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల మధ్యలో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటికి సమీపంలో గల చేదా బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నదని మృతురాలి తమ్ముడైన మార్క సదానందం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ తెలిపినారు.

## గుండెపోటుతో మున్సిపల్ వార్డు ఆఫీసర్ మృతి

మెట్ పల్లి, ప్రభాతవార్త:



పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో 3వ వార్డు ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న పట్టణానికి చెందిన కట్ట హరీశ్ (32)అనే యువకుడు మంగళవారం తెల్లవారుజాము గుండెపోటుతో మృతిచెందాడు. దీంతో మృతుని కుటుంబంలో తీవ్రవిషాదం నెలకొనాగ.. హరీష్ ఇటీవలే మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్ గా ఉద్యోగం పొందాడు. విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ మోహన్, సహా ఉద్యోగులు సంతాపం వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే హరీష్ గుండెపోటుతో మృతిచెందడం తోటి మిత్రులు, పట్టణ ప్రజలను ఆందోళనకు గురిచేసింది.

# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన

కోరుట్ల, ప్రభాతవార్త :

వర్షాకాలం దృష్ట్యా పట్టణంలోని ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తెలిపారు. 100 ప్రణాళికలో భాగంగా పట్టణములో మున్సిపల్ ప్రత్యేక అధికారి బిఎస్ లత ఆధ్వర్యంలో పట్టణంలోని త్రాగునీటి ఫిల్టర్ బెడ్, సర్వర్ నగర్ లోని పెద్ద డ్రైనేజ్ లను పరిశీలించారు. కోరుట్ల ప్రజలకు మున్సిపల్ కమీషనర్ తడి చెత్త పొడి చెత్త, హానికరమైన చెత్త, హోమ్ కంపోస్టింగ్, 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ వాడకం నిషేధం పై వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. ఐఈసి కార్యాచరణలో భాగంగా ఇంటింటికి పోస్టర్లు అంటించి, వర్షాకాల దృష్ట్యా ముందస్తు సీజనల్ వ్యాధులపై పట్టణ ప్రజలకు తెలియజేయుటకు హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది తో వార్డు ఆఫీసర్స్ , ఆశ వర్కర్స్, ఏఎన్ఎం సిబ్బందికి అవగాహన కార్యకమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ మీ ఇంటి నుండి వచ్చే చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి, తడి చెత్తను ఆకుపచ్చ రంగు డబ్బాలో, పొడి చెత్తను నీలిరంగు డబ్బాలో వేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని, తడి చెత్తను కంపోస్ట్ సెంటర్ కు



తరలించి ఎరువుగా తయారు చేయటం జరుగుతుందన్నారు. పొడి చెత్తను డి.ఆర్. సి. సి, సెంటర్ కు తరలిస్తామని తెలపడం జరిగిందని, పట్టణ ప్రజలు తమ ఇంటి నుండి వచ్చే చెత్తను తడి చెత్త, పొడి, హానికార చెత్తలుగా వేరు చేయుటకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, మెప్మా టి.ఎం.సి శ్రీరామ్ గౌడ్, సి.ఓ.లు, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కోరుట్ల వార్త



# పలు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

మేడిపల్లి, ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూ భారతి ఆర్. ఓ. ఆర్ చట్టం 2025 లో భాగంగా మంగళవారం మేడిపల్లి మండలంలోని వల్లంపల్లి గ్రామంలో రెవిన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సు లో రైతుల నుండి భూ సమస్యల నిమిత్తం ఆర్జిలను స్వీకరించనైనది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. ఎస్. లత, ఆర్. డి. ఓ. జివాకర్ రెడ్డి, తహసీల్దార్ పి. మునిందర్, స్పెషల్ ఆఫీసర్ ఆనంద్ కుమార్, ఆర్. ఐ ప్రవీణ్, రమేష్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ద్ది ప్రవీణ్ కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయిని గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రైతులకు వరి, పెసర విత్తనాలు పంపిణీ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



మండలంలోని అయిలాపూర్ రైతు వేదికలో నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే కార్యక్రమంలో భాగంగా వరి, పెసర విత్తనాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పొలాస శాస్త్రవేత్త పద్మజ మాట్లాడుతూ ప్రతి పంటలో నాణ్యమైన విత్తనం వాడినప్పుడు దిగుబడులు కనీసం 10 నుండి 15!! వరకు పెంచుకోవచ్చని, రైతు సోదరులు ఒకసారి నాణ్యమైన విత్తనాన్ని వ్యవసాయ పరిశోధన స్థానం నుండి సేకరించుకొని సాగు చేసేటప్పుడు కొన్ని మెలకువలు పాటిస్తే అదే విత్తనాన్ని కనీసం రెండు నుంచి మూడు సంవత్సరాల వరకు వాడుకోవచ్చన్నారు. ఈ పథకం ద్వారా ఎంపిక చేయబడిన రైతులకు విత్తనోత్పత్తిపై ఎప్పటికప్పుడు వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా సలహాలు, సూచనలు ఇవ్వబడతాయన్నారు. ఈ పథకం ద్వారా రానున్న మూడు సంవత్సరాలలో ప్రతి గ్రామాల విత్తన స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం విత్తన భద్రతలో దేశంలోని మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలన్నదే ముఖ్య ఆశయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నాగమణి, వ్యవసాయ విస్తరణ అధికారులు నరేష్, రాఘవేంద్ర, శ్రీహరి, ఫామీన, రైతులు పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇంట్లో చోరి

గంగాధర, ప్రభాత వార్త..



గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన గడ్డం వీరారెడ్డి తండ్రి భూమిరెడ్డి కుటుంబం శనివారం రోజున సాయంత్రం ఇంటికి తాళాలు వేసి కరీంనగర్ లోనీ వారి బంధువుల ఇంటికి వివాహ వేడుకలకు వెళ్లగా వీరారెడ్డి పక్కింటి వారు వీరారెడ్డికి ఫోన్ చేసి మీ యొక్క ఇంటి తాళాలు పగులగొట్టి తలుపులు తీసి ఉన్నాయి అని వీరారెడ్డికీ తెలపగా మంగళవారం రోజున సాయంత్రం ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తాళాలు పగులగొట్టి ఇంట్లో ఉన్న వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి ఇంట్లో దాచిన 2,00,000/ రూపాయల నగదును ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేసారని, ఇదే లక్ష్మీదేవిపల్లి గ్రామం మరికొంత దూరంలోనీ కనకట్ల ఎల్లవ్వ /్ర రాజేశం వారి ఇంట్లో కూడా దొంగతనం జరిగిందని సుమారు 4000/ రూపాయల విలువ గల రెండు ఇత్తడి బిందెలు మరియు రెండు బియ్యం బస్తాలు దొంగలించినట్టు పిర్యాదు రాగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్ ఐ. వంశీ కృష్ణ తెలిపారు.

# బడిబాట, ఉల్లాస్, టాస్, నో డ్రగ్స్ అవగహన కార్యక్రమం..

ప్రభుత్వ పాఠశాల ముద్దు ప్రైవేట్ పాఠశాలలు వద్దు...

మండల విద్యాధికారి నాగభూషణం.



**బీర్ పూర్ ప్రభాతవార్త.** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని పలు గ్రామాలలో మండల విద్యాధికారి నాగభూషణం ఆధ్వర్యంలో ఉపాధి హామీ వర్కర్లకు బడిబాట, నో డ్రగ్స్, టాస్, ఉల్లాస్ కార్యక్రమాలు గురించి వివరించి అవగాహన కల్పించారు. మండలంలోని తుంగూరు కొల్వాయి ప్రకృతి వనం ప్రదేశాలలో సందర్శించి ఉపాధి హామీ పనులు చేస్తున్న ప్రజలతో బడిబాట, నో డ్రగ్స్ గురించి వివరించి అవగాహన కల్పించారు. పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలని సూచించారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందిస్తున్నామని 2025 సంవత్సరంలో పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ స్థానాల్లో నిలిచాయని నాణ్యమైన విద్యను అర్హత కలిగిన ఉపాధ్యాయుల బోధిస్తున్నారని ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నటువంటి విద్యను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని తెలియజేశారు. ప్రస్తుత రోజులలో చిన్న వయసు నుండి డ్రగ్స్ కు అలవాటు పడుతున్నారని డ్రగ్స్ మత్తు పదార్థాలకుబానిస కాకుండా పిల్లలపై దృష్టి సారించాలని, డ్రగ్స్ ఎవరైన అమ్మిన, వాడుతున్న తెలిసినవారు వెంటనే 1908 నంబర్ కు కాల్ చెసి తెలుపగలరని సూచించారు. పెద్దలు మధ్యలో చదువు మానేసినటువంటివారు పదవ తరగతిలో ఇంటర్ ద్వారా దూర విద్యలో చదువుకోవచ్చునని వివరాలు తెలియజేశారు. విద్యాధికారి సూచించినటువంటి విశాయలను ఉపాధి హామీ చేస్తున్నటువంటి ప్రజలు శ్రద్ధతో విని బడిబాట కార్యక్రమానికి తమ వంతుగా మద్దతు తెలియజేస్తామని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపిస్తామని తెలియజేశారు.

# బిజెపి మండలాధ్యక్షుడుగా భూతరాజు భరత్‌కుమార్

కొండమల్లేపల్లి, 3జూన్. ప్రభాతవార్త:

కొండమల్లేపల్లి మండల భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడుగా భూతరాజు భరత్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనమీద నమ్మకంతో మండల అధ్యక్షునిగా నియ మించినందుకు పార్టీకోసం మరింత కష్టపడి పని చేసి మండలంలో పార్టీని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసకెళ్లి రాబోయే పంచాయతీ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ అభ్యర్థులు అధిక సంఖ్యలో సాధించి కొండమల్లేపల్లి గడ్డపై కాషాయ జెండా ఎగరవేసేలా కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు సాంబ శివగౌడ్‌లతోపాటు రాష్ట్ర నాయకులుకు , మండల నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు.

# సీఐ ప్రదీప్ కుమార్ ను సన్మానించిన నాయకులు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి సీఐ ప్రదీప్ కుమార్ ను పలువురు కాంగ్రెస్ నాయకులు కలిసి ఘనంగా సన్మానించారు ఈ మేరకు బదిలీపై నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఆయనను కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు కలిసి ఆయనను సన్మానించారు కరీంనగర్ జిల్లా డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ తదితర నాయకులు ఆయనను కలసి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందుకాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్ మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్ నాయకులు గుర్రం రమేష్ గౌడ్ మేడి శంబయ గౌడ్ కడారి శంకర్ గుర్రం రాజేందర్రెడ్డి నూనె చందు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# రెవెన్యూ సదస్సులో 173 ధరఖాస్తుల స్వీకరణ

మర్రిగూడ, 3జూన్. ప్రభాతవార్త:

వ ం డ ల ం ల లో ని బట్లపల్లి, సారంపేట గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో భాగంగా సంబందిత అధికారులు బాధితులనుండి 173 ధరఖాస్తులు స్వీకరించినట్లు మర్రిగూడ తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు మంగళవారం తెలిపారు. సారంపేట నుండి 141, బట్లపెల్లినుండి 32 ధరఖాస్తులు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. అలాగే 60 ధరఖాస్తులు ప్రభుత్వ భూమికి సంబందించినవిగా పేర్కొనబడినట్లు తహసీల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# బడిబాటను విజయవంతం చేయండి

## ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఈనెల 6 నుండి 19 వరకు జరగబోయే బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పి ఆర్ టి యు టి ఎస్ ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు ఈరోజు స్థానిక పొన్నాల గార్డెన్ జగిత్యాలలో పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ఎస్సి ప్రతిభ అవార్డుల ప్రధాన ఉత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల పరిరక్షణ బాధ్యత ఉపాధ్యాయులదే అని అన్నారు ఈ సంవత్సరం బడిబాట కార్యక్రమంలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెంచాలని వారన్నారు విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కల్పించాలని వారు అన్నారు త్వరలోనే మండల విద్యాధికారి పోస్టులు భర్తీ అవుతాయని. ప్రతి జిల్లా కేంద్రంలో డైట్ కాలేజ్ ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని వారన్నారు దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సిపిఎస్ రద్దు అవుతుందని ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు నిర్వహించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ ఇప్పిస్తామని వారన్నారు ఈ సందర్భంగా 20 మంది మండల టాపర్ విద్యార్థులను సన్మానించారు 100శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల153





మంది ప్రధానోపాధ్యాయులను సన్మానించారు ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి జిల్లా విద్యాధికారి రాము వి ఎం ఆర్ ఫౌండేషన్ చైర్మన మహేందర్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మండల విద్యాధికారులు ప్రధానోపాధ్యాయులు మండల జిల్లా బాధ్యులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి రాజేష్ గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జడ్పీ మాజీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు తండ్రి సురేందర్ రావు ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసిందే. విషయం తెలుసు కున్న మాజీ మంత్రి రాజేశం గౌడ్ హరిచరణ్ రావు నివాసానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రితో పాటు, జగిత్యాల రూరల్ మాజీ ఎంపీపీ రాజు ప్రముఖ వ్యాపారవేత్త గుడాల రాజేశ్ గౌడ్ కూడా కుటుంబాన్ని పరామర్శించారు. మృతునికి ఘన నివాళులు అర్పిస్తూ, కుటుంబానికి మనోధైర్యం ఇచ్చారు. సురేందర్ రావు ఒక సౌమ్య స్వభావంతో, అందరితో మమకారంగా మెలిగిన వ్యక్తి అని వారు ఈ సందర్భంగా తెలిపారు.

## సీనియర్ సిటిజెన్ల ఆధ్వర్యంలో ప్రపంచ సైకిల్ దినోత్సవం

### -ఇద్దరు పేద విద్యార్థులకు సైకిళ్ళ బహుకరణ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



సైకిల్ తొక్కడం వలన ఆరోగ్యం పదికాలాలపాటు పదిలంగా ఉంటుందని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ అన్నారు. మంగళవారం ప్రపంచ సైకిల్ దినోత్సవంను జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి రాష్ట్ర సైకిల్ల డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా సేవలందించిన జగిత్యాల పట్టణ ప్రముఖులు స్వర్గీయ పుప్పాల నారాయణ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తమ తండ్రి పుప్పాల నారాయణ యాదిలో ముగ్గురు పేద విద్యార్థులకు సైకిళ్ళు హరి ఆశోక్ కుమార్, పుప్పాల నర్సింగా రావు, పుప్పాల కిశోర్ కుమార్ లు బహుకరించారు. అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ 2018 ఏప్రిల్ లో ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం ప్రతి సంవత్సరం జూన్ 3న ప్రపంచ సైకిల్ దినోత్సవంగా ప్రకటించిదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విష్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పి. హన్మంత రెడ్డి, ఎం. డి. యాకూబ్, విద్యార్థి జేఏసి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దోనూరి భూమాచారి, పెన్షనర్స్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కే. సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులు దిండిగాల విట్ఠల్, పట్టణ కోశాధికారి సింగం గంగాధర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, మెట్ పల్లి అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి, మల్యాల అధ్యక్షుడు ముకుంద దేవరెడ్డి, సయ్యద్ యూసుఫ్, యాకూబ్ హుస్సేన్, విజయ లక్ష్మీ ్మ, జలజ, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ మహాలక్ష్మి ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ అంతర్గాం గ్రామంలో శ్రీ మహాలక్ష్మి ్మ ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట మాజీ మంత్రి రాజేశం గౌడ్ గ్రామ నాయకులు గ్రామస్తులు ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విధ్యా అంతరాలను తొలగించి ప్రభుత్వ పాఠశాలలను రక్షించాలి

### -తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

విధ్యా అంతరాలను తొలగించి ప్రభుత్వ పాఠశాలలను రక్షి ంచాలని తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ పౌర స్పందన వేదిక చేపట్టిన రాష్ట్రవ్యాప్త ప్రచార జాత భాగంగా జిల్లా కేంద్రంలోని పైసిల్ చౌరస్తాలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు ఏర్పాటు చేసి తరగతికి గదికి ఒక్క ఉపాధ్యాయుడు, ప్రథ దనోపాధ్యాయులను ఉండే విధంగా చూడాలన్నారు. క్రమంగా అంతరాలు లేని బడులను అభివృద్ధి చేసి, ఉన్నోడి పిల్లలైనా లేనోడి పిల్లలైనా ఒకే బడిలో ఒకే తరగతి గదిలో చదువుకునే పరిస్థితులు కల్పించాలన్నారు. కేంద్ర బడ్జెట్లో విద్యకు శాతం నిధులు కేటాయించి, ప్రభుత్వ ప్రాథమిక విద్యలో ప్రీ ప్రైమరీ తరగతులు ఏర్పాటుకు ఐదువేల కోట్లు ప్రత్యేక గ్రాండ్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుకోవెల శ్యామ్ సుందర్, తెలంగాణ పౌర స్పందన రాష్ట్ర ఉపాధ్యక్షులు మంగా, రాష్ట్ర కమిటీ సభ్యులు తి నాగమణి, మదన్మూర్తి టీఎస్ యుటిఎఫ్ కోశాధికారి ఓజ్జ శ్రీనివాస్, కార్యదర్శులు పి వి ప్రసాద్, ఎనుగందుల గోపి, ఆడిట్ కమిటీ కన్వీనర్ దాసరి జయంత్, తాడురి యాదగిరి, గడ్డల దామోదర్, తిరునగరి ప్రభాకర్ తదితరులు పాల్గన్నారు.

# జగిత్యాల వార్త



## జిల్లా పాస్టర్ అసోసియేషన్ హడక్ కమిటీ ఎన్నిక

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



గడిచిన 8 సంవత్సరాలుగా కొనసాగుతున్న జగిత్యాల జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ కోసం నూతన జిల్లా కమిటీ ఎన్నిక కోసం హడక్ కమిటీ ఎన్నుకున్నట్లు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పాస్టర్ గసికంటి సమూయేలు, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఏలీయా మెంగు, కోశాధికారి గిద్యోను లు తెలిపారు.. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని సిఎస్ఐ కమ్యూనిటీ హాల్ లో సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా జిల్లా కమిటీ బాధ్యులు మాట్లాడుతూ జిల్లా నూతన కమిటీ ఎన్నిక కోసం హడక్ కమిటీలో ఐదుగురు పాస్టర్లను ఎన్నుకున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని 20 మండలాల అధ్యక్ష, సెక్రటరీ ల సమక్షంలో హడక్ కమిటీ ఎన్నుకోవడం జరిగిందన్నారు.. గత కమిటీ చేపట్టిన అనేక కార్యక్రమాలు వివరాలు వెల్లడించారు.. నూతన జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఎన్నికకోసం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పరిచర్య కొనసాగిస్తున్న పాస్టర్లు తరలిరావాలని పిలుపునిచ్చారు.. ఎన్నికల తేదీ, సమయమును జూన్ 16 తేదీన ప్రకటించనున్నట్లు తెలిపారు.

## తండ్రి హమాలి.. కొడుకు సివిల్ జడ్జిగా ఎంపిక

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాలకు చెందిన పట్నం నరేష్ ఇటీవల సివిల్ జడ్జిగా ఎంపికయ్యాడు నరేష్ వాళ్ళ నాన్న జగిత్యాల వ్యవసాయ మార్కెట్ లో హమాలి పని చేస్తూ కుమారుడిని ఉన్నత చదువులు చదివిస్తే సివిల్ జడ్జిగా ఎంపికై పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు ఈమేరకు ఆధ్యాత్మిక కుటుంబ సభ్యులంతా నరేష్ ను మంగళవారం సన్మానించారు. ఇందులో ఎలగందుల కైలాసం నూనె కుమార్ సూర శ్రీనివాస్ ఎలిమిల్ల సాగర్ బొల్లం పాపయ్య పోకల పరమేష్ లు పాల్గొన్నారు.

## 2లక్షల 50వేల రూపాయల ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ 19వ వార్డు కి చెందిన బొగ రాజేష్ కిడ్నీ సంబంధిత వ్యాధితో భాదపడుతుండగా వారి ఆరోగ్య పరిస్థితి ని స్థానిక నాయకులు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నిమ్స్ లో చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి ద్వారా 2 లక్షల 50వేల రూపాయల ఎల్ ఓ సి మంజూరు చేసి మంగళవారం వారి కుటుంబ సభ్యులకి జగిత్యాల ఎమ్మెల్యే నివాసం లో అందజేసిన జగిత్యాల శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ 2 లక్షల 50 వేల ఎల్ ఓ సి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే కి రాజేష్ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ లైబ్రరీ డైరెక్టర్ చెట్ పల్లి సుధాకర్, రంగు మహేష్, రామకృష్ణ రెడ్డి, కూతురు రాజేష్, క్యాదసు నవీన్, రాజీ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కొమిరెడ్డి రాములు

**-టీపీసీసీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్**

**-ఘనంగా కొమిరెడ్డి జయంతి వేడుకలు**

మెట్ పల్లి,ప్రభాతవార్త:



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,పుట్టిన కులానికి,నడిచిన మట్టికి వీర తిలకం దిద్ధి,బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవాన్ని మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు దశ దిశల చాటారని టీపీసీసీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ అన్నారు.మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఆయన తనయులు,టిపిసిసి సీనియర్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆయన నివాస కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య కొమిరెడ్డి రాములు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంగు గంగాధర్ మాట్లాడుతూ..కొమిరెడ్డి రాములు సాధారణ రైతు కుటుంబంలో పుట్టి ఒక బీసీ బిడ్డగా బడుగు బలహీన వర్గాల నుండి ఈ ప్రాంతంలో ఒక బలమైన నాయకుడి గా ఎదిగారన్నారు. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదిగా, చట్టసభల గురించి సంపూర్ణ అవగాహన ఉన్న రాములు..న్యాయం కోసం తనను ఆశ్రయించిన ఎంతోమందికి న్యాయం చేశారని,తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో అన్ని రంగాలలో వెనుకబడిన బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన శాసనసభ్యులు గా కొనసాగిన కాలంలో అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి చే ఎన్నో పథకాలు అమలుపరిచి అందరికీ లబ్ధి చేకూరేలా కృషి చేశారని,ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు.

**మల్లాపూర్‌లో..**

మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు జయంతి సందర్భంగా పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఎండి రైసోద్దిన్ ఆధ్వర్యంలో మల్లాపూర్ మండలంలోని రేగుంట వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాల్లో మల్లాపూర్ మాజీ మండల అధ్యక్షులు కటకం గంగారెడ్డి,పార్టీ ఓ బి సి సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీ హన్మాండ్లు,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్ తేజ,టిపిసిసి ఫిషరీస్ రాష్ట్ర కార్యదర్శి పల్లికొండ ప్రవీణ్, సీనియర్ న్యాయవాది వెలుముల రాంబాబు,ఓయూ జేఏసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాజా అజీమ్,షేర్ భరత్,ముత్యాల రమేష్,జబిడి రాజారెడ్డి, తాండ్ర నరసయ్య,కృష్ణమూర్తి,పొన్నాల ఎల్లేష్,విజయ్ పాటిల్,బండి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పేదప్రజల సొంతింటి కల.. కాంగ్రేస్ ప్రభుత్వంతోనే సాధ్యం

## కాంగ్రేస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు

మెట్ పల్లి,ప్రభాతవార్త:

రాష్ట్రంలో పేద ప్రజల సొంతింటి కళ కాంగ్రేస్ ప్రభుత్వంతోనే సాధ్యం అయిందని కాంగ్రేస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు.మండలంలోని బండలింగాపూర్,జగ్గాసాగర్ గ్రామాల్లో కాంగ్రేస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ఇందిరమ్మ కమిటీ మెంబర్లతో కలిసి మంగళవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో పేద ప్రజల అభివృద్ధి,సంక్షేమం కోసం కాంగ్రేస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అనునిత్యం కృషి చేస్తుందని,ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజల సొంతింటి కల సాకారం చేయడం కోసమే ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందను పేర్కొన్నారు.అందులో భాగంగానే అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేయడం జరుగుతుందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి కనీసం గ్రామానికి 10 ఇండ్లను కూడా మంజూరు చేయలేక పోయిందని,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18 నెలల వ్యవధిలోనే సుమారు ఒక గ్రామానికి జనాభా ప్రాతిపదికన అర్హులైన



వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరుగుతుందని,జగ్గసాగర్ లో 50,బండలింగాపూర్ లో 50 మంది కి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశామని తెలిపారు.అలాగే పేదవారు కూడా సన్న బియ్యం తో కడుపునిండా తినాలనే సంకల్పంతో ప్రభుత్వం రేషన్ కార్డుదారులందరికీ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రేస్,కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి,తిపిరెడ్డి అంజిరెడ్డి,మాజీ జెడ్పిటీసీ ఆకుల లింగారెడ్డి,నాయకులు జంగిటి రాజేందర్, జంగస్వామి,మారు ప్రతాప్,మ్యాకల తుకారాం,గండి హనుమాన్ దేవస్థానం చైర్మన్ రామాంజజరెడ్డి,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు పిడుగు తిరుపతి రెడ్డి,ఇల్లేందుల రాజు, కోరం నవీన్,రవి,పుప్పాల గంగాధర్, లింగారెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి

## కాంగ్రేస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నర్సింగరావు

మెట్ పల్లి,ప్రభాతవార్త:

ఏళ్ల తరబడి నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి కార్యక్రమం కాంగ్రేస్ ప్రభుత్వం చేపట్టడం జరిగిందని కాంగ్రేస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. మండలంలోని విట్టంపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ భారతి కార్యక్రమంలో మంగళవారం నర్సింగరావు పాల్గొని,ప్రజల నుండి వచ్చిన వినతులు భూ భారతి లో పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా కృషి చేస్తుందని,గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి ద్వారా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని,ఆ ఇబ్బందులను తొలగించేందుకు ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని,భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయన్నారు. ఈకార్యక్రమంలో బ్లాక్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి,తిపిరెడ్డి అంజిరెడ్డి,మాజీ జెడ్పిటీసీ ఆకుల లింగారెడ్డి,చిరంజీవి, రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల అవగాహన సదస్సు

## మండలంలో ఎన్నికైన ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు

బీర్ పూర్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో ఎట్టకేలకు ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను నియమించారు. మండలంలోని గ్రామాల నుండి ఎన్నికైన ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు అందరికీ మండల అధికారి లచ్చలు ఆధ్వర్యంలో మంగళవారం రోజు ఇందిరమ్మ ఇళ్ల గురించి అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, అర్హులైన వారినే ఎంపిక చేయాలని, అర్హులకు వారికి గృహాలు అందేలా చూడాలని అర్హులైన వారిని ఎంపిక చేయటం లో ఇందిరమ్మ కమిటీలది ప్రముఖ పాత్ర అని తెలియజేశారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి తో పాటు పాల్గొన్న మండల విద్యాధికారి సిరూప నాగభూషణం ప్రభుత్వ పాఠశాలల్లో బడిబాట కార్యక్రమం గురించి పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించడంలో ప్రజా ప్రతినిధులు ప్రముఖ పాత్ర వహించాలని, పల్లెల్లో ప్రతి ఒక్కరికి డ్రగ్స్ గురించి అవగాహన కలిగించాలని మత్తు పదార్థాలకు డ్రగ్స్ కు యువత దూరంగా ఉండేలా చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామాల నుండి ఎన్నికైన ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు, ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

# ఘనంగా మురళి కృష్ణ ఆలయ వార్షికోత్సవ వేడుకలు

మెట్‌పల్లిటౌన్ ప్రభాత వార్త:



పట్టణంలోని చైతన్య నగర్‌లో గల మురళి కృష్ణ దేవాలయ 15వ వార్షికోత్సవ వేడుకలు మంగళ వారం ఆలయ అధ్యక్షులు ల్నిబద్రి ఆద్వర్యంలో అంగరంగ వైభ వంగా నిర్వహించారు ఉదయం స్థానిక దేవత మూర్తులకు పంచామృతాభిషేకం నిర్వహించి సహస్ర కలసాభిషేకం కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘము అధ్యక్షులు మైలారపు రాము దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పుల్లూరి జగదీశ్వర్ కట్కం శంకర్ వెలగందుల లక్ష్మీ ్మ నరసయ్య వెలగందుల జలంధర్ పుల్లూరి శ్రీనివాస్ పిపరి చక్రధర్ పల్లికొండ భూమేశ్వర్ఆనంద్ రాజు నాంపల్లి కిష్టయ్య అరిగెల సత్యనారాయణ మరియాల ప్రభాకర్ మహిళలు పాల్గొన్నారు

# సీఎం, ఉత్తంకుమార్ రెడ్డి, నర్సింగరావు చిత్రపటాలకు పాలాభిషేకం

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ ప్రజలకు రేషన్ షాప్ లలో జూన్ నుండి మూడు నెలలకు రేషన్ షాపులలో సన్న బియ్యాన్ని అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. మంగళవారం రేషన్ దుకాణాలలో సన్న బియ్యం ఇస్తున్నందుకు సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు చిత్రపటాలకు పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం,జాకిర్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో బాలరాజు,రమేష్ ఆయిలయ్య, రాజయ్య, స్వామి, మల్లయ్య,వెంకటేష్, భాగ్య, పద్మ, వెంకటలక్ష్మి ్మ,రమేష్,బాలామణి తదితరులు పాల్గొన్నారు.

# పంటల విస్తీర్ణం ఆధారంగా ఎరువులు విక్రయించాలి

## విశాల సహకార పరపతి సంఘాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

మెట్ పల్లి,ప్రభాతవార్త:

పంటల విస్తీర్ణం ఆధారంగా రైతులకు ఎరువులు విక్రయించాలని, ఎరువులను పీవో మిషన్ ద్వారానే విక్రయించాలని సహకార సంఘాల కార్యదర్శులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు.మెటుపల్లి పట్టణంలోని విశాల సహకార పరపతి సంఘాన్ని జిల్లా కలెక్టర్ సత్యాప్రసాద్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాలని,పంట విస్తీర్ణం బట్టి రైతులకు ఎరువులు పంపిణీ చేయాలని,ఎరువుల విక్రయముపై సహకార సిబ్బందికి పలు సూచనలు చేశారు.అలాగే రైతుల ఆధార్ కార్డ్,పాస్ పుస్తకము జిరాక్స్ కాపీలను తీసుకొని ఎరువులు విక్రయించాలని, పి ఓ మిషన్ ఆధారంగానే రైతులకు విక్రయించాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టర్ ఎం శ్రీనివాస్,మెటుపల్లి ఆర్డీవో శ్రీనివాస్,సీనియర్ ఇన్స్పెక్టర్ నిజాం,మెట్ పల్లి సహకార సంఘ అధ్యక్షుడు కొమిరెడ్డి తిరుపతిరెడ్డి,మండల వ్యవసాయ అధికారి దీపిక పాల్గొన్నారు.

## గోవుల రక్షణ కు చర్యలు తీసుకోండి

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

వేములవాడ గోశాల గోవుల రక్షణకు చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను కోరారు. గత కొన్ని రోజులుగా దక్షి ణ కాశీ అయినటువంటి వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించినటువంటి గోశాలలో వందలాది గోవులు అక్కడున్న అపరిశుభ్ర వాతావరణం, అక్కడ ఉండవలసినటువంటి సంఖ్య కంటే ఎక్కువ రెట్టింపు సంఖ్యలో గోవులను ఉంచడం వలన ఇలాంటి పరిస్థితి నెలకొందన్నారు. అక్కడ ఉండాలిసిన సంరక్షకుల సంఖ్య చాలా తక్కువ సంఖ్యలో ఉండటం వలన, గోవులు చనిపోతున్న వాటిని పట్టించుకోకుండా నిరక్ష్య వహించి చావుకు కారకులైన గోశాల సిబ్బంది పై చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా వేములవాడ ఆలయ కార్య నిర్వహణ అధికారి పరిశీలన లోపం వల్ల గోవులు చనిపోవడం జరిగిందన్నారు. విధుల్లో నిరక్ష్యం వహించి గోవులు చనిపోవడానికి కారకులు అయిన అధికారులపై వెంటనే తగు చట్టపరమైన చర్యలు తీసు కోవాలని, ఎప్పుడు కూడా ఇలా జరగకుండా, చర్యలు చేపట్టాలని కోరుతూ, గోవుల పోషణకు సంబంధించిన పశుగ్రాసంతో పాటు, గోవులకు షెడ్డులు ఏర్పాటు చేసి, పశు వైద్య అధికారిని కూడా నియమించి, గోవుల సంరక్షణ కోసం సరిపడ సిబ్బందిని నియమించి, గోవులను కాపాడాల్సిందిగా గోపి డిమాండ్ చేశారు.






## పేదింటి కల.. నెరవేరిన వేళ..

వీర్నపల్లి ప్రభాత వార్త:



రాష్ట్రంలోని బడుగుబలహీన వర్గాల ప్రజల పేదింటి కలను సాకారం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందనిమండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతి యాదవ్ అన్నారు మంగళవారం రోజు వన్పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నాయకులు, అధికారులతో కలిసి భూమి పూజ చేశారు ఈ సందర్భంగా బొంగు తిరుపతి మాట్లాడుతూ మండలంలో అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి పేద ప్రజల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని తిరుపతి యాదవ్ మాట్లాడారు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ ఆరు గ్యారంటీలు తూచా తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో సబండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రజాపాలన కొనసాగుతుందన్నారు ఇట్టి విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డికి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కెకె మహేందర్ రెడ్డి లకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారుఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పర్లపెల్లి దేవయ్య, నక్క శ్రీనివాస్, గుగులోత్ రవి, తుడుమ్ రవీందర్, గుగులోతు లచిరామ్, హరిలాల్, మల్లయ్య, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో నాణ్యమైన సేవలు అందించాలి

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త



అంగన్వాడీ కేంద్రాలలో నాణ్యమైన సేవలు అందించాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం పిలుపునిచ్చారు. మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్ బి వై నగర్ సెక్టార్లలో జరిగిన అంగన్వాడి టీచర్ల సమీక్ష సమావేశానికి జిల్లా సంక్షేమ అధికారి పి లక్ష్మీ రాజం హాజరయ్యారు. ఈ సందర్భంగా సెంటర్ వారిగా అంగన్వాడీ టీచర్ల యొక్క ప్రగతిని పరిశీలించారు. అలాగే పట్టణంలో చాలామంది అర్హులైన లబ్ధిదారులు ఉన్నారని వారందరినీ నమోదు చేయించాలని ఆదేశించారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అంగన్వాడి కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని తెలిపారు అలాగే కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఐఏఎస్ అంగన్వాడీ కేంద్రాలకు భవన నిర్మాణాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తూ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అంగన్వాడీ కేంద్రంలోకి రావడం వలన పిల్లలకి నాణ్యమైన పౌష్టికాహారం అందుతుందని గుర్తు చేశారు. అలాగే ప్రతిరోజు ఆయమ్మ లేదా టీచరు ఇంటి వద్దకు పిల్లల్ని తీసుకురావడం తీసుకువెళ్లడం, ఉచిత మధ్యాహ్న భోజనం, ఉచిత విద్య ఆంగ్ల మాధ్యమం లో అందించడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా పెరుగుదల పర్యవేక్షణ చేయడము శారీరక లోపాలను మానసిక లోపాలను గుర్తించడము కూడా జరుగుతుందని తెలిపారు అలాగే పోషకాహార లోపం ఉంటే దాన్ని సరి చేయడానికి ప్రత్యేక బాలామృతం కూడా అందించడం జరుగుతుందని తెలిపారు...అలాగే ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు దివ్య సుస్మిత పాల్గొన్నారు. అలాగే గత నెలలో రిటైర్మెంట్ పొందిన ముగ్గురు అంగన్వాడీ సిబ్బంది ఇద్దరు టీచర్లు ఒక ఆయాకు శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది. వారి సేవలను గుర్తుచేసుకొని వారిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సూపర్ వైజార్ దివ్య తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారమోతాయాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. మండలంలోని ముస్కానిపేట గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన రెవెన్యూ భూ సదస్సుల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ హక్కుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం చాలా ఉపయోగమన్నారు. జూన్ 3 నుంచి 20 వరకు ప్రతి మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. వీటి ద్వారా ప్రజల వద్దకు వెళ్లి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. భూమికి భూ దార్ నెంబర్ కేటాయించి అన్ని వివరాలతో అందించడం జరుగుతుందన్నారు. .భూముల మ్యూటేషన్ సమయంలో కుటుంబ సభ్యులందరికీ తప్పని సరిగా



నోటీసులు జారీ చేయాలని, 30 రోజుల లోపు ఈ ప్రక్రియ పూర్తి చేసేలా చట్టంలో మార్పులు తీసుకొని వచ్చామని అన్నారు. భూ యాజమాన్య వివాదాలను గతంలో సివిల్ కోర్టులో మాత్రమే పరిష్కారం ఉండేదని, ప్రభుత్వం తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు రెవెన్యూ కోర్టులను మళ్లీ ప్రవేశ పెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డిఒ వెంకటేశ్వర్లు ఇల్లంతకుంట తహసిల్దార్ ఫారూఖ్, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## పేదోడికి గూడు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. మండలంలోని శ్రీ మాతా అన్నపూర్ణేశ్వరి ఫంక్షన్ హాల్ లో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వుల పంపిణీకి జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక ఎమ్మెల్యే కవ్వం పెల్లి సత్యనారాయణ మంగళవారం పాల్గొన్నారు. రెండో విడత క్రింద 760 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులను కలెక్టర్, ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందించారు. వారు మాట్లాడుతూ మండలంలో మొదటి విడతలో45 ఇండ్లు, రెండో విడత కింద 760 ఇండ్లను పూర్తి పారదర్శకంగా అర్హులను ఎంపిక చేసి ఉత్తర్వులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే 1లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తర్వాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. పూర్తి నిరుపేదలు మహిళా సంఘాల ద్వారా లక్ష వరకు అప్పుగా పొందడానికి అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం అందించే సహాయం గురించి ఏ అధికారి లేదా దళారి నుంచి పైరవి వంటి చేయాల్సిన అవసరం లేదని, ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని సూచించారు..30 రోజుల లోగా ఇంటి నిర్మాణ పనులను లబ్ధిదారులు ప్రారంభించాలని లేని పక్షంలో మంజూరు చేసిన ఇండ్లు రద్దు అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు వేగంగా నిర్మించుకుంటే మరొకరికి అవకాశం త్వరగా లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సరిగ్గా వాడుకొని లబ్ధిదారులు నాణ్యమైన ఇంటిని త్వరగా నిర్మించుకోవాలని, సొంత స్థలంలో మంచి ఇండ్లు నిర్మించుకొని ప్రజల సంతోషంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి శంకర్, మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ, ఎంపీడీవో, తాసిల్దార్ ఫారూక్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సీనియర్ నేత ను పరామర్శించిన మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య.

.తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



.బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆత్మకూరి చంటి యాదవ్ కు వారం క్రితం ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంప్ ఆఫీస్ ఆవరణలో ప్రోటోకాల్ విషయంలో లాఠీఛార్జ్ అయినా సందర్భంలో చేతి మనికట్టు ఫ్యాక్చర్ కావడం జరిగింది. ఫ్యాక్చర్ అయిన విషయాన్ని తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రంగయ్య, బిఆర్ఎస్ నాయకులు శ్రీశైలం, సిద్ధన్న తదితరులు ఉన్నారు..

## రెవెన్యూ సదస్సుల ద్వారా 52 దరఖాస్తుల స్వీకరణ

గంభీరావుపేట, ప్రభాతవార




_:గంభీరావుపేట మండలంలోని కుర్దులింగంపల్లి, రామానుజాపూర్ గ్రామాలలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో రైతుల నుండి 52 దరఖాస్తులు వచ్చినట్లు తహసిల్దార్ మారుతి రెడ్డి తెలిపారు. ఆయా గ్రామాల్లోని భూ సమస్యలపై రైతులు అర్జీలు సమర్పించినట్లు వివరించారు. ఆయా గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో రైతులతో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

# పరేడ్ లో పారమిత పాఠశాల స్కౌట్ విధ్యార్థులు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ మంకమ్మతోట లోని పారమిత ఉన్నత పాఠశాల స్కౌట్స్, సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో సోమవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి తెలంగాణా ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పారమిత విద్యార్థులు కవాతు చేసి అత్యుత్తమ ప్రతిభ కనబరచి ముఖ్యమంత్రి చేత ప్రశంసలు పొందారని ప్రధానోపాధ్యాయుడు బాలాజీ తెలిపారు. రాష్ట్ర స్థాయి తెలంగాణా ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో హైదరాబాద్, సికింద్రాబాద్, రంగారెడ్డి,మేడ్చల్, కరీంనగర్ జిల్లాల నుండి 73 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ పాల్గొనగా అందులో పారమిత ఉన్నత పాఠశాలలో 8వతరగతి చదువుతున్న చిగురు సమర్థ్, 10 వ తరగతి చదువుతున్న బోయినిపల్లి లక్ష్మీ ్మ గణేష్ పాల్గొని అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి, ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు పొందారనీ తెలిపారు.కవాతు చేసిన విధ్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా: ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సంధర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబర చిన విద్యార్థులను జిల్లా విద్యాశాఖాధికారి మొండయ్య, పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, వి.యు.యం.ప్రసాద్, టి. ఎస్వీ. రమణ, హనుమంతరావు, ప్రశాంత్, కవిత, సమన్వయకర్తలు, గైడ్ కెప్టెన్ రజితలు అభినందించారు.



# రైతుల శాశ్వత పరిష్కారం కోసం భూ భారతి ఆర్డీవో రమేష్ బాబు

శంకరపట్నం, ప్రభాతవార్త:

రైతుల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో రమేష్ బాబు రైతులకు సూచించారు. శంకరపట్నం మండలంలోని మెట్టుపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన భూ భారతి సదస్సులో ముఖ్యఅతిథిగా ఆర్డిఓ రమేష్ బాబు హాజరై రైతులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు రైతులకు భూ సమస్యలు ఉన్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమన్నారు. భూ రికార్డులలో పేర్లు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్స్ లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదా బైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్‌బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూ భారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సురేఖ నయాబ్ తహసిల్దార్ పార్థసారథి ఆర్ ఐ లు బాలకృష్ణ ప్రత్యూష సిబ్బంది అనిల్ ఇలియాజ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మండల పంచాయతీ కార్ధదర్శుల సంఘం అధ్యక్షుడు పున్నం కిరణ్..

మానకొండూర్, ప్రభాతవార్త:

మానకొండూర్ మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా పున్నం కిరణ్ కుమార్ (గంగిపల్లి పంచాయతీ కార్యదర్శి ) ని ఏకగ్రీవంగా ఎన్నికైన్నట్లు మంగళవారం తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో వరలక్షీ ్మ, ఎంపీఓ కిరణ్ ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. మండల పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎన్నుకున్నారు.మండల పంచాయతీ కార్యదర్శుల గౌరవ అధ్యక్షుడు జే. రేవంత్ రెడ్డి,( మానకొండూర్),ఉపాధ్యక్షులు ఏ. పద్మలత (ముంజంపల్లి ),ప్రధాన కార్యదర్శిగా వేముల జయరాజ్,కోశాధికారిగా సుష్మిత( దేవంపల్లి), కార్యదర్శి ఆర్గనైజింగ్ సెక్రటరీ చవన్ లాల్( లక్షి ్మపూర్),ప్రచార కార్యదర్శి నాంపల్లి శ్రీకాంత్, జాయింట్ సెక్రటరీలుగా జీవిత (లలితాపూర్), అనిత ( శ్రీనివాస్ నగర్) ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఎన్నికయ్యారు. పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గం సభ్యులు కె.ఆనంద్ (గట్టుదుద్దెనపల్లి),శిరీష (జగ్గయ్యపల్లి), అశోక్ (ఖాదర్ గూడెం),అనిత (వేగురుపల్లి) పంచాయతీ కార్యదర్శులు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు కిరణ్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల సమస్యలపై సమిష్టి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వానికి, అనుసంధానకర్తలుగా ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతం చేస్తామని పేర్కొన్నారు. నా నియామకానికి సహకరించిన మండల పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు కిరణ్ కుమార్ ను, పాలకవర్గాన్ని ఎంపీడీవో వరలక్షి ్మ, ఎంపీఓ కిరణ్ అభినందించారు.



# అర్హులైన పేదలకు ఇల్లు అందించడమే సర్కార్ లక్ష్యం..

## భూ భారతి చట్టం దేశానికి ఆదర్శం..

## మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి..

మానకొండూర్,ప్రభాతవార్త :

అర్హులైన పేదలకు ఇళ్లు అందించడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష ్యమని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం మానకొండూరు మండల పరిధిలోని ముంజంపల్లి గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఇందిరమ్మ పథకం ద్వారా మంజూరైన పత్రాలను మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. అలాగే గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి మాట్లాడుతూ.. మానకొండూర్ మండలంలో వివిధ గ్రామాలకు చెందిన 610 మంది లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలను అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగానే లబ్ధిదారుల ఎంపిక జరిగిందని, ఈ విషయంలో ఎలాంటి పైరవీలకు తావు లేదని చెప్పారు. ఇళ్ల మంజూరు ప్రక్రియ ఏటేటా జరుగుతుందని, ఈ దఫా రాని వాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులకు మరో దఫాలో తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు. పేదలకు గూడు కల్పించడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎమ్మెల్యే విమర్శించారు. పేదలపట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే పదేళ్ల పాలనలో ఒక్క ఇల్లు ఎందుకు కట్టించి ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాలనలో చేయలేని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తున్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేకనే బీఆర్ఎస్ నాయకులు ఇందిరమ్మ ఇళ్ల పథకంపై తప్పుడు ప్రచారం సాగిస్తూ నిరుపేదల్లో గందరగోళం సృష్టిస్తున్నారని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కరించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి ఆర్ వో చట్టాన్ని నూతనంగా తీసుకురావడం జరిగిందని దీంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకువచ్చిన భూభారతి చట్టం దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణి వల్ల రైతులు, భూ యజమానులు లేని సమస్యలు ఎదుర్కోవాల్సి వచ్చిందని, అనేక రకాలుగా మోసాలకు గరయ్యారన్నారు. పదేళ్లుగా ఎదుర్కొంటున్న భూసమస్యలను పరిష్కరించాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం మేధోమధనం చేసి భూ భారతి చట్టం తీసుకు వచ్చిందని వివరించారు. భూ భారతి వల్ల రైతులకు, భూ యజమానులకు మేలు జరుగుతుందే తప్ప భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవన్నారు. భూభారతితో అక్రమాలకు అవకాశం ఎంతమాత్రం లేదని, అధికారులెవరైనా ఉల్లంఘనలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ చట్టంతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల తహసీల్దార్ విజయ్ కుమార్, మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, మీస సత్యనారాయణ, సాయిరి దేవయ్య, సుధగోని తిరుపతి దూలం దేవేంద్ర, కవిత, వందన, కోండ్ర సురేశ్,కోండ్ర అశోక్, ఇర్ఫాన్, కొత్తకొండ శంకర్ మడుపు ప్రేమ్ కుమార్, వాల అంజిత్ రావు,గొల్లెన కొమురయ్య,బోళ్ల మురళీధర్,నరేశ్ ,మహమూద్, అజహర్,లక్ష్మారెడ్డి, చిరంజీవి, .బాపు రావు, కనకం కుమార్, ఎడ్ల సత్య నారాయణ, మహేందర్, ముక్కెర సతీష్, బుర్ర శ్రీధర్, సహదేవ్, అంజయ్య, లక్ష్మారెడ్డి, రా, నాగిశెట్టి రాజయ్య, తోట శ్రీనివాస్ పాల్గొన్నారు.



# మండల పరిషత్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో మీటింగ్ ?

## యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక తీరుపై భగ్గుమన్న సిపిఐ

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండలం లో యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ కాంగ్రేస్ పార్టీ నాయకులు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సమక్షంలో అర్ధరాత్రి వరకు సమావేశం నిర్వహించి ఎంపిక చెయ్యడం ప్రజాస్వామ్యానికి విరుద్దమని సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి ఆరోపించారు. మంగళవారం రోజున చిగురుమామిడి మండల కేంద్రం లోని సిపిఐ భవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశం లో వీరు మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి ఇందిరమ్మ ఇండ్లు ఎంపిక చెయ్యలేదని, ఇందిరమ్మ కమిటీలు కూడా కాంగ్రేస్ పార్టీ నాయకులతోనే వేశారని, యువ వికాసం ఇంటర్వ్యూ లు అధికారిక కమిటీ వేయకుండా కేవలం అధికారులే ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. మాజీ జడ్పీటీసీ అందె స్వామి మాట్లాడుతూ అర్హతలు ఉన్న వారిని కాకుండా కేవలం కాంగ్రేస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకే యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చారని, ఎంపీడీఓ కాంగ్రేస్ పార్టీ నాయకులు చెప్పినట్టుగా వింటున్నారని, ఎంపిక ప్రక్రియ పూర్తిగా నాయకుల చేతుల్లోకి పోయిందని, తాళం కొట్టడం ఎంపీడీఓ వంతు అయిందన్నారు. చిగురుమామిడి మండలం లో ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం ఎంపిక పూర్తిగా నిబంధనలకు వ్యతిరేకంగా జరిగిందని, ఇట్టి బాద్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను త్వరలో కలవనున్నట్లు అందె స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అందె చిన్న స్వామి, బూడిద సదాశివ, పైడిపెల్లి వెంకటేష్, కాంతాల శ్రీనివాస్ రెడ్డి, గోలి బాపురెడ్డి పాల్గొన్నారు.



# గ్రామాల్లోకి తరలిన రెవెన్యూ యంత్రాంగంకొండాపూర్ లో భూభారతి విజయవంతం

## నేడు చిన్న ముల్కనూర్ లో భూభారతి సదస్సు

*చిగురుమామిడి, ప్రభాత వార్త*

:రైతుల భూ సమస్యల పరిష్కారం అత్యంత వేగవంతం చేయుటకు తెలంగాణ ప్రభుత్వం, రెవెన్యూ శాఖ ప్రారంభించిన భూభారతి రైతు రెవెన్యూ సదస్సు లు చిగురుమామిడి మండలంలో వివిధ గ్రామాల్లో ఈ నెల 3నుండి 20వ తేదీ వరకు నిర్వహించబోతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా తొలి రోజు మంగళవారం కొండాపూర్ గ్రామం లో భూభారతి సదస్సు నిర్వహించినట్లు తహసీల్దార్ ముద్దసాని రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూభారతి ద్వారా రైతులకు ఎన్నో ఏండ్ల నుండి ఉన్న భూ సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అయిందని, సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో ఈ భూభారతిని ప్రవేశ పెట్టడం తెలంగాణ రాష్ట్రం లోని ప్రతి రైతు సంతోషించతగిన విషయమన్నారు. రైతులు నిత్యం కార్యాలయాల చుట్టు తిరగకుండా దాదాపు ఇరవై రోజుల పాటు గ్రామాల్లోకే నేరుగా రెవెన్యూ అధికార యంత్రాంగం మొత్తం రైతు సమస్యలు నివృత్తి చేయుటకు రావడం సంతోషకరమన్నారు. తహసీల్దార్ రమేష్ మాట్లాడుతూ భూ సమస్యలు ఉన్న రైతులు తమ అర్జీని నిర్దేశించిన అప్లికేషన్ ఫారం లో పూర్తి వివరాలు పూరించి, సంబంధించిన భూ ఆధార పత్రాలతో ఇచ్చి రసీదు తప్పని సరిగా తీసుకోవాలన్నారు. అర్జీదారు వివరాలతో బాటు ఆధార్ కార్డు నెంబర్, ఫోన్ నెంబర్ కూడా అప్లికేషన్ ఫారం మీద తప్పకుండా రాయాలని, అప్లికేషన్ ఫారం కూడా ప్రభుత్వమే ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. ఆయా గ్రామాల్లో నిర్వహణ కొనసాగినప్పుడు భూ సమస్యలు ఉన్న రైతులు తప్పకుండా కార్యక్రమంలో హాజరై సమస్యలు తెలపాలన్నారు. మీ ఊరిలో జరిగే ఈ కార్యక్రమం లో రైతులు పాల్గొని విజయవంతం చేసుకోవాలని తహసీల్దార్ కోరుతున్నారు. కొండాపూర్ లో మొత్తంగా వివిధ భూసమస్యల అప్లికేషన్లు 33వరకు వచ్చినట్లు వారు తెలిపారు. నేడు 4వ తేదీ బుధవారం రోజున చిన్న ముల్కనూర్ లో భూభారతి రెవెన్యూ సదస్సు ఉంటుందని తహసీల్దార్ తెలిపారు.



# కరీంనగర్ వార్త

# మాజీ సర్పంచ్ గట్టు తిరుపతి క్రికెట్ టీం కు టీ షర్ట్స్ పంపిణీ

*శంకరపట్నం, ప్రభాతవార్త:*

మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో



మంగళవారం నియోజకవర్గం స్థాయిలో నిర్వహిస్తున్న క్రికెట్ మ్యాచ్ కు (కౌన్ జీతేగా) ఈ సందర్భంగా శంకరపట్నం మండల క్రికెట్ టీం కు కాచాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ గట్టు తిరుపతి ఎమ్మెల్యే చేతుల మీదుగా క్యాంప్ ఆఫీసులో టీ షర్ట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కేశపట్నం గ్రామ శాఖ అధ్యక్షుడు సదానందం నాయకులు గోడిశాల శ్రీకాంత్ గోడిశాల ప్రవీణ్ అభిలాష్ గౌడ్ క్రీడాకారులు నాయకులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

## భూభారతి చట్టంతో భూసమస్యల శాశ్వత పరిష్కారం

## కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని, భూ సమస్యలు ఉన్న ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.మంగళవారం కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడు ప్రాథమిక పాఠశాలలో, కొత్తపల్లి మండలం ఆసిఫ్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ అవగాహనా సదస్సుల్లో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన మండలం సైదాపూర్ లో,అన్ని మండల కేంద్రాలలో రెవెన్యూ అవగాహన సదస్సులు విజయవంతంగా నిర్వహించామని,ప్రజల నుండి భూ సమస్యల అర్జీలు స్వీకరించామన్నారు. ఆయా సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అధికారులు పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఇదే విధంగా జూన్ 20వ తేదీ వరకు అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నామని, భూ సమస్యలున్న ప్రజలు ఈ రెవెన్యూ సదస్సులకు హాజరై దరఖాస్తు సమర్పించాలని సూచించారు. ఆసిఫ్ నగర్, దుర్శేడు గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు భూ సమస్యలకు సంబంధించిన అర్జీలను సమర్పించారు. అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు, అధికారులకు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. రెవెన్యూ అధికారులు ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వెంటనే రసీదులు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రెవెన్యూ సదస్సులో హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి, రైతుల భూసమస్యల దరఖాస్తులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, తహసీల్దార్లు ఎన్.రాజేష్, ఆర్.వెంకటలక్ష్మి, రెవిన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



# మల్లాపూర్ గ్రామంలో రెవెన్యూ సదస్సు....

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి (ఆర్ ఓ ఆర్)చట్టం 2025 అమలులో భాగంగా రైతుల నుండి అర్జీలను స్వీకరించేందుకు నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సు ను తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ లో మంగళవారం రెవెన్యూ సదస్సు ను తిమ్మాపూర్ తాసిల్దార్ కే శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు.. ఈ సందర్భంగా రైతుల సమస్యలను వింటూ అర్జీలను




స్వీకరించినైనది. అర్జీలోని అంశాలను అక్కడే చర్చించి రెవెన్యూ రికార్డులను సైతం పరిశీలించి రైతులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. అర్జీలకు సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తామని సూచన చేయడం జరిగినది.ఈ కార్యక్రమం లో నాయబ్ తహసీల్దార్ రాకేష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్స్ అశోక్, షరీఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

## కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

బక్రీద్ పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఈనెల 7న బక్రీద్ పండుగ నేపథ్యంలో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలిసి కలెక్టర్ పమేలా సత్పతి ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పండుగ నిర్వహణ ఏర్పాట్లకు సంబంధించి ముస్లిం మత పెద్దలు పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బక్రీద్ పండగ నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈద్గాల వద్ద అన్ని వసతులు కల్పించాలని, తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. నమాజ్ వేళల్లో విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మసీదుల వద్ద పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా వేస్టేజ్ కవర్లను పంపిణీ చేయాలన్నారు. ఇండ్లకు తాగునీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. ప్రశాంత వాతావరణంలో పండగ నిర్వహించుకోవాలన్నారు.సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు. పండగను సామరస్యంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పవన్ కుమార్, ముస్లిం మైనారిటీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఇసుక లారీలను అడ్డుకున్న బిఆర్ఎస్ నేతలు...

*మానకొండూర్, ప్రభాతవార్త:*

మానకొండూరు మండల కేంద్రంలో పల్లె మీది బస్టాండ్ వద్ద మంగళవారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో బి ఆర్ఎస్ నేతలు ఇసుక లారీలను అడ్డుకొని ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు శేఖర్ గౌడ్ మాట్లాడుతూ... మండల పరిధిలోని ఊటూరు గ్రామం నుండి వందలాది ఇసుక లారీలు మానకొండూరు వైపుగా వెళ్లడం వల్ల రహదారులన్నీ దెబ్బతింటున్నాయని, దుమ్ము ధూళి వలన ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ప్రజల సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు అధికారుల దృష్టి తీసుకు వెళ్లిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఇసుక రవాణాను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఇసుక లారీల అతివేగంగా అజాగ్రత్తగా నడపడంతో రోజుకో ప్రమాదం జరుగుతుందని తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ధర్నా వద్ద చేరుకొని సమస్య పరిష్కారం కోసం తమ వంతుగా కృషి చేస్తామని సిఐ సంజీవ్ హామీ ఇవ్వడంతో టిఆర్ఎస్ నేతలు ధర్నాను ముగించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పిట్టల మధు, గుర్రం కిరణ్, గడ్డం సంపత్, బోడ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# సీపి సార్.. దళితులమైనందుకే భార్గవ్ ఎస్సై మమ్ములను దండిస్తున్నారా..?

### ఇదిగో సాక్షాలు.. దండించే హక్కు రాజ్యాంగంలో ఉందా..?

### రాష్ట్ర టిపిసిసి ఎస్సి డిపార్ట్‌మెంట్ అట్రాసిటీ ఇంచార్జి.. సంపత్

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త;;;*

స్వాతంత్ర్యం సిద్ధించి 78 ఏళ్లు గడిచిపోయిన నాటి నుండి నేటి వరకు దళితులకు దేశంలో రక్షణ లేకుండా పోయిందని, రాజ్యాంగంలోని అంశాలను తుంగలో తొక్కి పౌరుని ప్రాథమిక హక్కులను హరిస్తూ.. ఒక విద్యావంతుడైన దళితుడిని, పట్టపగలు నడిరోడ్డుపై చెవి గువ్వలు పగిలేలా ట్రైనీ ఎస్సై భార్గవ్, మరో ఇద్దరు సిబ్బంది మహేందర్ అనే దళిత పిజి విద్యార్థిని అకారణంగా గొడ్డును బాదినట్టు బాదుతూ, కాళ్లతో తంతూ అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, 20 రోజుల క్రితం జరిగిన సంఘటనను ఆధారాలతో జిల్లా పోలీస్ ఉన్నతాధికారులకు, జాతీయ ఎస్సి కమీషన్‌కు, మానవహక్కుల సంఘానికి, రాష్ట్ర ఎస్సి కమీషన్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని, అయినప్పటికి డివిజన్, జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దళితులకు లభిస్తున్న గౌరవం. అంబేద్కర్ కలలు కన్న ఆశయాలు నిలువెత్తు దర్పణంగా దర్శనమిస్తున్నాయని రాష్ట్ర టిపిసిసి ఎస్సి డిపార్ట్‌మెంట్ అట్రాసిటీ ఇంచార్జి తిప్పారపు సంపత్ మంగళవారం హుజురాబాద్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆందోళన వ్యక్తం చేసారు. 20రోజులుగా సంబంధిత ట్రైనీ ఎస్సై భార్గవ్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా అధికారులు ఎందుకు తత్సారం చేస్తున్నారో..? దోహదపడడంలేదన్నారు. ఇంతకాలంగా చర్యలు తీసుకోవడానికి సాక్షాలు లేవన్నారు. జిల్లా సిపి సార్ భార్గవ్ అకారణంగా కొట్టిన వీడియో దృశ్యాలను సంపత్ మీడియాకు విడుదల చేసారు. మహేందర్ చేసిన తప్పిదమేమిటో.. పోలీసులు బయట పెట్టాలని సంపత్ డిమాండ్ చేసారు. శరీరంపై కొట్టిన దెబ్బలను చూపెట్టిన పోలీసులు పట్టించుకోకపోవడం బాధకరమన్నారు. ఎస్సై భార్గవ్ రోడ్డుపై చట్టపరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే, ఆ వ్యక్తి మద్యం సేవించి ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకోండి. భారత శిక్ష స్మృతిలో ఏ శిక్ష ఉంటుందో వేయండి. ఒక దళితుడైన పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థినీ విచక్షణ రహితంగా, దుర్మార్గంగా కాళ్లతో తన్నె అధికారం చట్టంలో ఎక్కడ ఉందని సంపత్ ప్రశ్నించారు. ఎస్సై భార్గవ్‌కు చట్టం మీద గానీ, రాజ్యాంగం మీద గానీ, ఆయనకు ఎలాంటి గౌరవం లేదని, కనీసం అవగాహన సైతం లేదని సంపత్ దుయ్యబట్టారు. ఇలాంటి వ్యక్తులు పోలీస్ వ్యవస్థకు మచ్చ తెస్తారని సంపత్ తీవ్రంగా దుయ్యబట్టారు. ఎస్సై భార్గవ్‌పై హత్యయత్నం కేసు, ఎస్సి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సంపత్ జిల్లా పోలీస్ కమీషనర్‌కు విజ్ఞప్తి చేసారు. పోలీస్ వ్యవస్థపై దళిత జాతికి అపరమైన గౌరవం ఉంది. అందుకే చట్టానికి కట్టుబడి చేతులు కట్టుకుని న్యాయం చేయమని వేడుకుంటున్నాము. ఎస్సై భార్గవ్, కానిస్టేబుల్ ఆకాష్ రెడ్డి, రవికుమార్‌లను సస్పెండ్ చేయాలని సంపత్ డిమాండ్ చేసారు. భార్గవ్‌పై కేసులు కాకుండా కొందరు పోలీస్, స్థానిక అధికారులు తామంటే గిట్టని ప్రతిపక్ష రాజకీయ పార్టీల నేతలు భార్గవ్‌ను కాపాడడానికి కుట్రలు చేస్తున్నారని సంపత్ ఆరోపించారు. దళితులకు అన్యాయం చేస్తే.. రాబోయే రోజుల్లో దానికి మూల్యం చెల్లించుకోవల్సి వస్తుందని తిప్పారపు సంపత్ హెచ్చరించారు.





# పొట్టి బస్సులు మూలపడ్డాయి..

### పొడుగు బస్సులు స్వల్ప సంఖ్యలో నడుస్తున్నాయి..

### ఇక్కట్లు పడుతున్న ప్రయాణికులు..

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా అంటేనే ఒకనాడు 45సంవత్సరాల క్రితం హుజురాబాద్ ఆర్టీసీ డిపో కరీంనగర్ జిల్లాకే తలమానికం. అలాంటిది ప్రజాప్రతినిధుల పట్టింపులేనితనమో..? అధికారయంత్రాంగం నిర్లక్ష్యమెమో కానీ.. హుజురాబాద్ ఆర్టీసీ డిపో రోజు రోజుకు సన్నగిల్లిపోతుంది అనడానికి సందేహం లేదు. ఒకనాడు 140 బస్సులు పై చిలుకు ఉన్న డిపో అనేక ప్రాంతాలకు ఇక్కడ నుండి ప్రయాణికులను చేరవేసేది. అలాంటిది మూడు సూపర్ లక్సరీ బస్సులు, 16 ఎక్స్‌ప్రెస్‌లు, 8హైర్ పర్చేస్, మరో 33 ఆర్డినరీ బస్సులు ఉండగా, మొత్తం 60 బస్సులతో కింద మీద పడుతూ లేస్తూ.. డిపో కొనసాగుతుంది. రెండు, మూడు నెలల వరకు కూడా 10 సంవత్సరాల పాటు హుజురాబాద్ డిపోకు వచ్చిన 33 కెపాసిటి కల్గిన 8 పొట్టిబస్సులు 10-12 సంవత్సరాల పాటు ఆర్టీసీ కార్మికుల కష్టార్జితం వల్ల రోడ్లమీద తిరిగి హుజురాబాద్-జమ్మికుంట రూట్లో కొట్లాది రూపాయలు సంపాదించి పెట్టాయి. కాల పరిమితికి మించి నడిచిన ఆ పొట్టి బస్సులు నేడు హుజురాబాద్ ఆర్టీసీ డిపోలో ఇనుపసామాను కింద అమ్మడానికి సిద్ధంగా ఉండిపోవడంతో హుజురాబాద్ డిపోకే జమ్మికుంట రూట్ అత్యంత ఆదాయం కల్గిన రూట్ కావడంతో అధికారులు పొట్టి బస్సుల స్థానంలో 6 పొడుగు బస్సులను వేసారు. అయినప్పటికి ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆ బస్సుల ట్రిప్పులు సరిపోకపోవడంతో ప్రయాణికులు హుజురాబాద్-జమ్మికుంట రూట్‌లో అష్టకష్టాలు పడుతున్నారు. 40-50 మంది ఎక్కవల్సిన బస్సులో 100మందికిపైగా ప్రయాణికులు ఎక్కుతుండడంతో ఆ బస్సుకు డ్రైవర్, కండక్టర్ ఆల్ ఇన్ వన్ ఒకరే కావడంతో అటు డ్రైవర్‌కు, ఇటు ప్రయాణికులకు మధ్యన అనేక ఇబ్బందులతో పాటు అప్పుడప్పుడు ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయి. జమ్మికుంట బస్టాండ్ వద్ద ప్రయాణికులను ఎక్కించుకుని, బస్సును ఊరిబయటకు తీసుకువచ్చి 20నిమిషాల నుండి అరగంట పాటు టికెట్లు కొట్టడంతో ప్రయాణికులు తమకు సమయభావం లేదంటూ డ్రైవర్‌తో ఘర్షణ పడుతున్న సంఘటనలో ఈ రూట్‌లో కొకొల్లలు. హుజురాబాద్ నుండి చెల్పూర్ మీదుగా జమ్మికుంట, వీణవంక, చల్లూర్ మానకొండూర్, కరీంనగర్, జమ్మికుంట నుండి పర్కాల, మొగుళ్లపల్లి, చిట్యాల, జయశంకర్ భూపాలపల్లి వైపుతో పాటు జమ్మికుంట నుండి కమలాపూర్, హన్మకొండ రూట్‌తో పాటు జమ్మికుంట నుండి ఒదెల, శ్రీరాంపూర్, సుల్తానాబాద్, పెద్దపల్లి, ఒడెడు, 8ఇన్‌క్లైన్ కాలనీ, గోదావరిఖని రూట్‌లో ఇక్కడి నుండి నిత్యం వందలాది ట్రిప్పులు బస్సులు ప్రయాణికులను ఎక్కించుకుని రాకపోకలు కొనసాగిస్తూ ఉంటాయి. అయిన అదాయాన్ని హుజురాబాద్ డిపోకే కొట్లాది రూపాయల ఆదాయనిస్తున్న జమ్మికుంట రూట్ ఈ ప్రాంత ప్రజాప్రతినిధులకు కానీ, జిల్లా ఆర్టీసీ యంత్రాంగానికి గానీ, ఎంత మాత్రం పట్టింపులేదని ఈ ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**హుజురాబాద్ డిపో మేనేజర్ వివరణ..**

హుజురాబాద్ డిపోలో ప్రస్తుతానికి ఉన్న మూడు సూపర్ లక్సరీలు, 16 ఎక్స్‌ప్రెస్‌లు, 41 ఆర్డినరీ బస్సులతో డిపోలోని అన్ని రూట్లకు ఎప్పటిలాగే బస్సులు నడిపిస్తున్నామని డిపో మేనేజర్ వి రవీంద్రనాథ్ ప్రభాతవార్తకు తెలిపారు. మిని బస్సులు చాలా కాలం నడిచి, కాలవ్యవధి ముగియడంతో ఆ బస్సులను స్క్రాప్ కింద అప్పగించడానికి డిపోలో పక్కన పెట్టడం జరిగిందని, హుజురాబాద్-జమ్మికుంటలో మిని బస్సులకు బదులు పెద్ద బస్సులను నడుపుతున్నామని డిఎం తెలిపారు. ఒక బస్సులో 100 మంది ప్రయాణికులు ఎక్కడంతో డ్రైవర్ కం.. కండక్టర్ ఒకరే ఉండి టికెట్ ఇవ్వడం ఇబ్బందికరంగా మారింది కదా..? అని ప్రభాతవార్త ప్రశ్నించగా,.. పై ఉన్నతాధికారులకు సిబ్బంది కోసం మరిన్ని బస్సుల కోసం విన్నవించడం జరిగిందని, అవి వచ్చాక సమస్య పరిష్కారం అవుతుందని డిఎం రవీంద్రనాథ్ తెలిపారు.

**జమ్మికుంట ప్రాంత ప్రజల దురదృష్టం.. నేతలకు పట్టదా..?**

హుజురాబాద్ డిపోకు ప్రతి నెల కొట్లాది రూపాయల ఆదాయాన్ని సమకూర్చిపెడుతున్న జిల్లాలోనే అతిపెద్ద వ్యాపార కేంద్రమైన జమ్మికుంట మండల కేంద్రం నుండి చుట్టు వంద గ్రామాలకు చెందిన ప్రజలు, విద్యార్థినీ, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపార వర్గాలు, ఆసుపత్రులకు వెళ్లే రోగులు ఇతర వర్గాలు ఒక్క జమ్మికుంట రైల్వే స్టేషన్ నుండే రోజుకు 800 నుండి 1200 మంది ప్రయాణిస్తుంటారు. ఉదయం 7గంటల వరకు హైద్రాబాద్, విజయవాడ వైపు వెళ్లాలన్న రైళ్లు ఉండవు. జమ్మికుంట నుండి అటు రామగుండం, బలార్షా వైపు ప్రయాణించాలన్న 7.30 వరకు రైళ్లు ఉండవు. ఒకనాడు జమ్మికుంట వ్యాపార కేంద్రాన్ని దృష్టిలో పెట్టుకుని హుజురాబాద్ ఆర్టీసీ డిపో అధికార యంత్రాంగం, అప్పటి ప్రజాప్రతినిధులు ఉదయం 6గంటలకు వావిలాల-హైద్రాబాద్, 8.30గంటలకు మామిడాలపల్లి - హైద్రాబాద్, 9గంటలకు జమ్మికుంట-హైద్రాబాద్, 9.30గంటలకు జమ్మికుంట-భద్రాచలం, తిరిగి సాయంత్ర 5గంటలకు జమ్మికుంట-హైద్రాబాద్ సూపర్ లక్సరీ బస్సులు నడిపి ఈ ప్రాంత ప్రజలకు సేవలందించిన ఆర్టీసీ యాజమాన్యం. ప్రజాప్రతినిధుల పట్టింపులేనితనం వల్ల తెలంగాణ రాష్ట్ర రాజధాని హైద్రాబాద్‌కు వెళ్లడానికి ఉదయం, సాయంత్రం ఒక్క బస్సు లేకపోవడం ఆ ప్రాంత ప్రజల దురదృష్టమని, ఈ విషయంపై రాష్ట్ర రవాణ శాఖ మంత్రి, నిన్న, మొన్నటి వరకు ఈ ప్రాంత పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్‌కు, స్థానిక శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి, కరీంనగర్ జిల్లా ప్రస్తుత పార్లమెంట్ సభ్యుడు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌కు జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాల ప్రజలు చేతులెత్తి మొక్కి ప్రార్థించిన ఈరోజు వరకు జమ్మికుంట నుండి హైద్రాబాద్‌కు ఒక్క ఆర్టీసీ బస్సు లేకపోవడంతో జమ్మికుంట నుండి ప్రతినిత్యం ఉదయం 4గంటల నుండి 6గంటల వరకు 40-80 మంది బిటెక్‌తో పాటు, ఇతర ఉన్నత చదువులు చదివే విద్యార్థినీ, విద్యార్థులతో పాటు ఆసుపత్రులకు, ఇతరత్ర పనులకు ఆటోకు 200 రూపాయలు ఇచ్చి, లేదా తల్లిదండ్రుల సహాయంతో మోటర్ సైకిళ్లపై నిత్యం హుజురాబాద్‌కు వెళ్లి అక్కడి నుండి హైద్రాబాద్‌కు నిత్యం వెళ్తున్న దృశ్యాలు చూసి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. మరి ఈ ప్రాంత ప్రజలపై నాయకులకు, ఆర్టీసీ అధికార యంత్రాంగానికి ఎప్పుడు దయ కలుగుతుందో..? వేచి చూద్దాం.



# హుజూరాబాద్ వార్త

## ఈ నెల 9న హుజురాబాద్- అరుణాచలానికి ప్రత్యేక బస్సు నడుపుతున్నట్లు డిఎం వెల్లడి.

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*




తమిళనాడు రాష్ట్రంలోని పవిత్ర పుణ్యక్షేత్రం తిరువన్నమలై (అరుణాచలం) అరుణాచలఈశ్వరుడు పార్వతి అమ్మవారి పౌర్ణమి గిరి ప్రదక్షిణకు ఈ ప్రాంత ప్రయాణికుల విజ్ఞప్తుల మేరకు హుజురాబాద్ డిపో నుండి సూపర్ లక్సరీ బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు డిపో మేనేజర్ రవీంద్రనాథ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9న మద్యాహ్నం 2గంటలకు హుజురాబాద్ బస్సు స్టేషన్ నుండి బయలు దేరి కానిపాకం, శ్రీపూరం గోల్డెన్ టెంపుల్ దర్శనం చేసుకుని, ఆ మరుసటి రోజు 10వ తేది రాత్రి వరకు అరుణాచలం చేరుకుని, 11వ తేది పౌర్ణమి పర్వదినాన అరుణాచల గిరి ప్రదక్షిణ అనంతరం తిరిగి అదే బస్సు సాయంత్రం 4గంటలకు అరుణాచలం బయలుదేరి 12వ తేదిన హుజురాబాద్ బస్సు స్టేషన్ చేరుకుంటుందని డిఎం రవీంద్రనాథ్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సూపర్ లక్సరీ బస్సుకు చార్జీ పెద్దలకు 4500, పిల్లలకు 3800 రూపాయలుగా నిర్ణయించబడిందని ఆయన తెలిపారు. అడ్వాన్స్ బుకింగ్ కొరకు ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని డిఎం కోరారు. 99592 25924, 97048 33971 నెంబర్లకు అన్‌లైన్ రిజర్వేషన్ సౌకర్యం కూడా ఉందని, ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిఎం రవీంద్రనాథ్ పేర్కొన్నారు.

## నాణ్యమైన విత్తనాలు వాడినప్పుడే అధిక దిగుబడులు

### -- ఏడిఏ సునీత

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

ప్రతి పంటలో నాణ్యమైన విత్తనాలు వాడినప్పుడే అధిక దిగుబడులు సాధించగలమని, రాబోయే ఖరీఫ్ పంట కాలంలో అభ్యుదయ రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేసినట్లు హుజురాబాద్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు గుండా సునీత తెలిపారు. మంగళవారం హుజురాబాద్ శివారులోని కేసి క్యాంపులో గల రైతు వేదికలో రైతులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు సోదరులు నాణ్యమైన విత్తనాన్ని వ్యవసాయ పరిశోధన స్థానము ద్వారా సేకరించుకొని సాగు చేసి కొన్ని మెలుకువలు పాటించి అదే విత్తనాలను కనీసం రెండు నుండి మూడు సంవత్సరాలు వరకు వాడచ్చని అన్నారు. పంటల సాగులో నాణ్యమైన విత్తనాలు యొక్క పాత్రను గుర్తించి వ్యవసాయ యూనివర్సిటి ఈ సంవత్సరం నాణ్యమైన విత్తనము రైతున్నకు నేస్తము అనే ఒక కార్యక్రమం చేపట్టిందని, ఈ పథకము ద్వారా హుజురాబాద్ డివిజన్ లో అన్ని రెవెన్యూ గ్రామాలకు ఎంపిక చేయబడిన అభ్యుదయ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించి రాబోయే పంట కాలాలకు ప్రతి గ్రామం విత్తన స్వయం సమృద్ధి సాధించేలా అడుగులు వేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల జమ్మికుంట ప్రిన్సిపల్ శ్రీనివాస్, సెరికల్చర్ ఏడి రశీద్, హుజురాబాద్ వ్యవసాయ అధికారి సిహెచ్ భూమి రెడ్డి, ఏఈఓ లు పొద్దుటూరి సతీష్ రెడ్డి, నిఖిల్, పలువురు రైతులు పాల్గొన్నారు.



# రామగుండం కమిషనరేట్‌లో నిషేదాజ్ఞల కొనసాగింపు

-రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



రామగుండం కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి,మంచిర్యాల జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అనుమతి లేని డ్రోన్, డిజె సౌండ్స్‌పై నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో, అదేవిధంగా చిన్నపిల్లలు, వఋద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్‌లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలను ఈనెల 1 నుంచి జూలై 1 వరకు కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాల పరిమితి పొడిగించబడే అవకాశం కూడా ఉందని తెలిపారు. బిఎన్ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (ఎ) నుంచి (ఎఫ్) మరియు 22 (2) (ఎ) అండ్ (బి), అండ్ 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నెంబర్ 9 ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం తేది జూన్ 01, 2025 ఉదయం 6 గంటల నుంచి జూలై 01, 2025 ఉదయం 6 గంటల వరకు అమలులో ఉంటుందని సిపి ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదని, కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలని, బందల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సిపి సూచించారు.

# పెద్దపల్లి వార్త

## ఓసిపి 5ని సందర్శించిన జిఎం సేఫ్టీ

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని ఓసిపి 5ని రామగుండం రీజియన్ జిఎం సేఫ్టీ ఎస్.మధుసూదన్ మంగళవారం సందర్శించారు. రామగుండం రీజియన్ జిఎం సేఫ్టీగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన ఓసిపిని సందర్శించి, వ్యూపాయింట్ ద్వారా పరిశీలించారు. ఓసిపిలో తీసుకుంటున్న రక్షణ చర్యలను పరిశీలించి, గనిలో చేపట్టాల్సిన రక్షణ చర్యలపై సమీక్షించి తగు సూచనలు, సలహాలు చేశారు. రక్షణ పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సాయి ప్రసాద్, అఫీషియేటింగ్ మేనేజర్ పొనుగోటి శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రమేష్, సీనియర్ సర్వే ఆఫీసర్ దీటి చంద్రమోళి, బ్లాస్టింగ్ ఇన్‌చార్జ్ పెరుమాళ్ళ శ్రీనివాస్, అడిషనల్ మేనేజర్ రవి, గంధం రాములు తదితరులున్నారు .

## ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కలిగి ఉండాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో,ప్రభాతవార్త:



పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలు గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని చాంబర్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ, ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడానికి మనమంతా కలిసి కృషి చేయాలని, సింగల్ యూసెజ్ ప్లాస్టిక్ వాడకం పూర్తి స్థాయిలో నిషేధించాలని కలెక్టర్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యత ప్రతి ఒక్కరికి వివరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరూ స్టీల్ టిఫిన్ బాక్స్, స్టీల్ బాటిల్, క్లాత్ బ్యాగ్ వినియోగించాలని, ప్లాస్టిక్ వస్తువుల వాడకం పూర్తిస్థాయిలో తగ్గించాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో మురుగునీటి శుద్ధి 100శాతం జరిగేలా అమృత్ పథకం కింద పలుచోట్ల సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ లను నిర్మిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. నిర్మాణాల కూల్చి వేతల వ్యర్థాల నిర్వహణ ప్రణాళిక బద్ధంగా చేసినట్లయితే మనకు అవసరమైన కొత్త పరికరాలను తయారు చేయవచ్చని, ఈ వ్యర్థాల నిర్వహణ కోసం స్థానిక మున్సిపల్ అధికారులను లేదా 18001201159 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలని, పారిశ్రామిక వ్యర్థాలను నదుల్లోకి చెరువులోకి వదలకుండా నదులను శుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి ఒక్క పౌరునికి పర్యావరణ పరిరక్షణ బాధ్యత ఉండాలని, మనందరి సమిష్టి కృషి ఫలితం గానే మెరుగైన పర్యావరణం మన భవిష్యత్తు తరాలకు అందించడానికి సాధ్యం అవుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ బిక్షపతి, అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ వీరేష్, అసిస్టెంట్ సైంటిస్ట్ కనుక జ్యోతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఒకరికి 5 రోజుల జైలు శిక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 5 మందిని గోదావరిఖని సెకండ్ అడిషనల్ మెజిస్ట్రేట్ దుర్గ వెంకటేష్ ముందు మంగళవారం హాజరు పరిచినట్లు రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.రాజేశ్వర్ రావు తెలిపారు. వీరికి మెజిస్ట్రేట్ మొత్తం 8వేల రూపాయల జరిమానా విధించారని, రెండవసారి పట్టుబడిన శనిగరపు సుమన్‌కు 5 రోజుల జైలు శిక్ష విధించారని తెలిపారు. సుమన్‌ను కరీంనగర్ జిల్లా జైలుకు తరలించినట్లు తెలిపారు

## నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు పొందవచ్చు

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు



నాణ్యమైన విత్తనాలతో రైతులు అధిక దిగుబడులు పొందవచ్చునని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. మంగళవారం మండలంలోని కాట్నపల్లి గ్రామ రైతు వేదికలో రైతులకు విత్తనాలు పంపిణీ చేసి ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ల ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం విత్తు కొద్ది పంట కార్యక్రమంతో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా స్థానిక వ్యవసాయ పరిశోధన స్థానం కూనారం పరిశోధన స్థానం నుండి తయారు చేయబడిన వరి రకాలను ప్రతి ఒక్క రెవెన్యూ గ్రామం లో ముగ్గురు చొప్పున అభ్యుదయ రైతులను గుర్తించి వారికి నాణ్యమైన విత్తనాలు అందజేయడం ద్వారా నాణ్యత ప్రమాణాలు పాటించి మంచి పంట దిగుబడిని సాధించి ఇతర రైతులకు విత్తనాన్ని పంపిణీ చేయడం వలన రైతులు నాణ్యమైన విత్తనాలు పొంది అధిక దిగుబడులు పొందుటకు వీలుతోపాటు విత్తనాలపై చెల్లించే అధిక ఖర్చును నివారించవచ్చనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, చిన్నకల్వల సింగిల్ విండో చైర్మన్ మోహన్ రావు, వ్యవసాయ అధికారులు పద్మ, రాజు, ప్రశాంత్, రవితేజ, స్వప్న, సౌమ్య రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం

జూలపల్లి,ప్రభాతవార్త:



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం అందజేయాలని ఉద్దేశంతో మంగళవారం రోజున తేలుకుంట రైతువేదికలో నాణ్యమైన విత్తనము (క్యూఎస్ఈవి) పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మండలంలోని రెవెన్యూ గ్రామాల వారిగా 14 వరి రకాలు 7 పెసర విత్తనాలను అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్, కరీంనగర్ నుండి శ్రావణి అసిస్టెంట్ ప్రొఫెసర్ నాణ్యమైన విత్తనాన్ని రైతులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ నాణ్యమైన విత్తనాన్ని రైతులు సాగు చేసి తదుపరి పంట ద్వారా ఉత్పత్తి అయిన విత్తనాన్ని తోటి రైతు సోదరులకు తక్కువ ధరకే అందజేయాలి.ఎంపిక చేయబడిన రైతులకు విత్తనోత్పత్తిపై ఎప్పటికప్పుడు వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుంది.ఈ పథకం ద్వారా రానున్న రెండు,మూడు సంవత్సరాలలో ప్రతి గ్రామాన స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం విత్తన భద్రతల దేశంలోని మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలన్నది ముఖ్య ఆశయం.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని ప్రత్యూష, ఏఈవోలు, కిరణ్మయి,శ్రీవాణి,రాకేష్ తోపాటు రైతులు పాల్గొనడం జరిగింది .

## ఆత్మకూర్ కురుమ సంఘం అధ్యక్షుడిగా ప్రశాంత్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

మండలంలోని ఆత్మకూర్ కురుమ సంఘంఅధ్యక్షుడిగా మొండి ప్రశాంత్ తో పాటు కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా డా.మొండి భూమేష్,కోశాధికారి మొండి బోత్తన్న మల్లయ్య లను సభ్యులు అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.



## అనారోగ్య బాధితునికి నిత్యవసర సరుకుల అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త.



జనగామ గ్రామానికి చెందిన కళాకారుడు సంబోదు కొమురయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా విషయం తెలుసుకున్న అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు మంద నాగరాజు, అమ్మ పరివార్ సంస్థ దాత అఖిలేష్ సహాయంతో 25కిలోల బియ్యం, 2500 రూపాయల నిత్యవసర సరుకు లను గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమం లో తోకల రమేష్, కరణ్ తదితరులున్నారు.

## నాణ్యమైన విత్తనం నాటడం వలన అధిక దిగుబడులు

మల్యాల, ప్రభాతవార్త

విత్తన సాంకేతికతతో రైతులు అధిక దిగుబడులు సాధించి వ్యవసాయ రంగంలో రాణించవచ్చునని , ప్రతి గ్రామంలో విత్తన స్వయం సమృద్ధి సాధించేందుకు,పో లాస వరి పరిశోధన కేంద్రం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యచరణ చేపట్టినట్లు పోలాస పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త సాధ్వి, మల్యాల మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ అన్నారు, మంగళవారం మల్యాల రైతు వేదికలో నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అవగాహన సదస్సులో మాట్లాడారు, ఈ పథకంలో భాగంగా ప్రతి రెవెన్యూ గ్రామములో ఎన్నికైన ముగ్గురు అభ్యుదయ రైతులకు వ్యవసాయ పరిశోధన స్థానాల ద్వారా ఉత్పత్తి చేసి తిరిగి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడం జరుగుతుందని ఇ ందుకని రైతులకు



మేలైన విత్తనోత్పత్తిపై వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు సూచనలు ఎప్పటి కప్పుడు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు, ఈ సందర్భంగా పలువురు రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు, కార్యక్రమంలో తకలపల్లి విండో చైర్మన్ చంద్రశేఖర్, ఏఈఓ లు మంజుల, శ్రీనివాస్ తో పాటు రైతులు పాల్గొన్నారు

## భూభారతి రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలి

మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్



**చొప్పదండి ప్రభాతవార్త,** రాష్ట్ర ప్రభుత్వం రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలపై పరిష్కారం దిశగా ఏర్పాటుచేసిన భూభారతిలో తమ సమస్యలను విన్నవించుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ సూచించారు ఈ మేరకు మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలో మండల తహసీల్దార్ పి నవీన్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన భూభారతి రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు గత ప్రభుత్వంలో ధరణి ఏర్పాటు చేయడంతో రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారని వాటిని పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం భూ భారతిని ప్రవేశపెట్టిందని అన్నారు రైతులు ప్రజలు తమ సమస్యలు ఈ రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకుంటే తక్షణ పరిష్కారం లభిస్తుందని సూచించారు ఈ కార్యక్రమంలో నాయక్ తహసిల్దార్ వి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్పశ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ తోడేటి డేవిడ్ నాయకులుమునిగాల చందు గౌడ్ మునిగాల సుధాకర్ గౌడ్, ముద్దం తిరుపతి గౌడ్ మావురం రాములు గుర్రం రమేష్ గౌడ్ పలువురు గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు అధికారులు పాల్గొన్నారు

# నేను పోను డాడీ...సర్కారు బడికి...

**పడిపోతున్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య**
**ప్రభుత్వ విద్యపై నమ్మకం లేని తల్లిదండ్రులు**
**ప్రైవేటు, కార్పొరేట్ వైపు మొగ్గు**
**చూపుతున్న తల్లిదండ్రులు మూత దిశగా ప్రాథమిక పాఠశాలలు**
**పట్టింపు లేని ప్రభుత్వం అధికారులు**
**ప్రభుత్వ ఉపాధ్యాయులపై నమ్మకం లేని తల్లిదండ్రులు**

**చొప్పదండి ప్రభాతవార్త** ప్రభుత్వం విద్యారంగాన్ని అగ్రగామిగా నిలుపుతున్నామని పేర్కొంటున్న సర్కారు పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేందుకు తల్లిదండ్రులు సందిగ్ధ పడుతున్నారు ఆ సౌకర్యాలమధ్య కొనసాగుతున్న ప్రభుత్వ కార్పోరేట్ పాఠశాలల వైపే విద్యార్థుల తల్లిదండ్రులు ముగ్గు చూపుతున్నారు. దీని గల కారణాలను ప్రభుత్వము అధికారులు విశ్లేషించ డంలో అమలు పరచడంలో విఫలమైతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి చొప్పదండి మండలంలో పలు ప్రాథమిక ,జిల్లా పరిషత్ పాఠశాలలు మూత దిశగా ప్రయాణిస్తున్న వాటిని కాపాడే దిశగా చర్యలు చేపట్టడంలో విద్యాశాఖ పూర్తిగా విఫలమైందని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి ప్రభుత్వ పాఠశాలలో సంఖ్య ప్రతి ఏటా ఘోరంగా తగ్గిపోతున్న ఎవరు పట్టించుకోవడం లేదు ఇప్పటికే మండల పరిధిలోని రామలింగయ్య పల్లి పాఠశాలలో విద్యార్థులు లేకపోవడంతో ఆ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుని డిప్టేషన్పై వెదురుఘట్టలో వేశారు అదేవిధంగా చొప్పదండి పట్టణంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులు లేకపోవడంతో ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయు రాలను కరీంనగర్లో డిప్టేషన్ గా వేశారు ప్రస్తుతం ఈ బిల్డింగును ప్రైమరీ హెల్త్ సెంటర్ కు జిల్లా కలెక్టర్ కేటాయించారు దీంతో ఈ పాఠశాల పూర్తిగా మూతపడినట్లే అని భావిస్తున్నారు దేశాయిపేట ప్రాథమిక పాఠశాల గత కొద్ది సంవత్సరాల కిందటనే మూతపడింది చాకుంటా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థుల కోసం అన్ని సౌకర్యాలు ఉన్న పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గింది 2024 25 విద్యా సంవత్సరంలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థుల సంఖ్య కేవలం 16 మాత్రమే ఉంది వీరికి 8 మంది ఉపాధ్యాయులు విధులను నిర్వర్తిస్తున్నారు ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య చూసినట్లయితే ఆర్నకొండ ప్రాథమిక పాఠశాలలో 39 మంది విద్యార్థులు ఉండగా ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు చాకుంటా ప్రాథమిక పాఠశాలలో 33 మంది విద్యార్థులకు గాను ఇద్దరు ఉపాధ్యాయులు చొప్పదండి ప్రాథమిక పాఠశాలలో 60 మంది విద్యార్థులకు గాను ముగ్గురు ఉపాధ్యాయులు చొప్పదండి బీసీ కాలనీ పాఠశాలలో 29 మంది విద్యార్థులకు గాను ఇద్దరు ఉపాధ్యాయులు చొప్పదండి బాలికల ప్రాథమిక పాఠశాలలో 99 మంది విద్యార్థులకు ఆరుగురు ఉపాధ్యాయులు గుమ్మాపూర్ ప్రాథమిక పాఠశాలలో 33 మంది విద్యార్థులకు నలుగురు ఉపాధ్యాయులు కాట్నపల్లి ఎస్సీ ప్రాథమిక పాఠశాలలో 16 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు కాట్నపల్లి లో 13 మంది పిల్లలకు ఇద్దరు ఉపాధ్యాయులు కొలిమి కుంటలో 36 మందికి ఇద్దరు ఉపాధ్యాయులు కోనేరుపల్లిలో ఏడుగురు విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు కురుమ పల్లి లో నలుగురు విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యా యులు మల్లన్న పల్లెలో ఐదుగురు విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు మంగళపల్లిలో 21 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు నోముల నరసింహ పల్లి లో 15 మందికి ఇద్దరు ఉపాధ్యాయులు ఎన్టీఆర్ కాలనీలో 15 మందికి ఒక ఉపాధ్యాయుడు పెద్ద కురుమ పల్లి లో ఐదుగురుకి ఇద్దరు ఉపాధ్యాయులు రాగం పేటలో 98 మందికి ఆరుగురు ఉపాధ్యాయులు రుక్మాపూర్ లో 38 మందికి నలుగురు ఉపాధ్యాయులు సాంబయ్య పల్లి లో 12 మందికి ఇద్దరు ఉపాధ్యాయులు తొగురు మామిడి కుంటలో 13 మందికి ఇద్దరు ఉపాధ్యాయులు వెదురుగంటలో 33 మందికి నలుగురు ఉపాధ్యాయులు వెదురుగట్ట ఎస్సీ కాలనీ లో 12 మందికి ఇద్దరు ఉపాధ్యాయులు భూపాలపట్నం యుపిఎస్ లో 42 మందికి ఏడుగురు ఉపాధ్యాయులు చిట్యాలపల్లిలో 32 మందికి ఆరుగురు ఉపాధ్యాయులు 23 మందికి ఆరుగురు ఉపాధ్యాయులు జిల్లా పరిషత్ బాలికలు చొప్పదండిలో 192 మందికి 15 మంది ఉపాధ్యాయులు 136 మంది విద్యార్థులకు 14 మంది ఉపాధ్యాయులు చాకుంటలో 16 మందికి 8 మంది ఉపాధ్యాయులు చొప్పదండి బాలుర లో 265 మందికి 17 మంది ఉపాధ్యాయులు గుమ్లాపూర్ లో 68 మంది విద్యార్థులకు 8 మంది ఉపాధ్యాయులు 29 మందికి 9 మంది ఉపాధ్యాయులు రాగం పేటలో 143 మందికి 12 మంది ఉపాధ్యాయులు రుక్మాపూర్ లో 43 మందికి ఏడుగురు ఉపాధ్యాయులు వెదురు గంటలో 58 మందికి 8 మంది ఉపాధ్యాయులు విధులను నిర్వర్తిస్తున్నారు ప్రాథమిక ప్రాథమికోన్నత జిల్లా పరిషత్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పడిపోతుంది విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సర్కారు విద్యపై నమ్మకం లేకపోవడమే దీనికి ముఖ్య కారణం అని తెలుస్తుంది ఏకరూప దుస్తులు పుస్తకాలు మధ్యాహ్నా భోజనం తదితర వసతులను ప్రభుత్వం కల్పించిన కూలి నాలి చేసుకునే తల్లిదండ్రులు సైతం సత్కారు బడిలో చదువు రాదని అనుకుంటున్నారు అందుకే తమ పిల్లల్ని ప్రైవేటు వైపే మొగ్గు చూపుతున్నామని తెలుపుతున్నారు. దీనిపై విద్యాశాఖ ప్రత్యేక దృష్టి పెట్టి పాఠశాలలు మూతపడకుండా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా ప్రభుత్వ విద్యపై నమ్మకం కలిగేలా చూడాలని ప్రభుత్వాన్ని అధికారులను కోరుతున్నారు

# చొప్పదండి వార్త

## కొండగట్టు అంజన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు

మల్యాల, ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం మంగళవారం భక్తుల రద్దీతో పోటెత్తింది, వేసవి సెలవులు ముగిస్తుండడం, వేములవాడ రాజన్న ఆలయం దర్శించిన భక్తులు తిరుగు ప్రయాణంలో కొండగట్టు అంజన్న దర్శనానికి తరలి రావడంతో భక్తుల రద్దీ పెరిగింది, దీంతో తెల్లవారుజాము నుండి మధ్యాహ్నాం వరకు కొండగట్టు ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది, పెద్ద ఎత్తున భక్తులు వాహనాలలో రావడం వల్ల వై జంక్షన్ తో పాటు దిగివ స్టేజ్ వద్ద ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది, కాగా సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు తమ మొక్కులను చెల్లించుకుని శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు,

## గురుకులంలో అతిథి ఆధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండలంలోని తాటిపల్లి తెలంగాణ ప్రభుత్వ గురుకుల పాఠశాల లో ఈ విద్యా సంవత్సరానికి గాను ఖాళీగా ఉన్న సంస్కృతం, హిందీ, ఇంగ్లీష్ ,గణితం, బయాలజీ, బోటనీ, జూలాజి, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులలో అతిథి ఆధ్యాపకుల నియామకానికి ఆసక్తిగల అనుభవం వలన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తాటిపల్లి బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మానస తెలిపారు, ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటాను ఈ నెల 10లోగా ఈ మెయిల్ లో తెలియజేయాలని, లేదా సెల్ నెంబర్ 9866559701 లో సంప్రదించాలని తెలిపారు

## అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

గంగాధర ఎస్సై వంశీకృష్ణ



**గంగాధర,ప్రభాత వార్త..** మండలంలో మంగళవారం రోజున ఉదయం గంగాధర ఎస్సై వంశీకృష్ణ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను ఎలుగందుల నుండి గర్శకుర్తి గ్రామానికి తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను ఎస్సై వంశీకృష్ణ పెద్ద ఆచంపల్లిలో పట్టుకోవడం జరిగింది. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్ఐ.వంశీకృష్ణ తెలిపారు

## ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల భర్తీకి 6 న ఇంటర్వ్యూలు

**మల్యాల, ప్రభాతవార్త** ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల నియామకానికై ఈనెల 6న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు జగిత్యాల జిల్లా ఉపాధి కల్పన అధికారి సత్యమ్మ ఒక ప్రకటన తెలిపారు, మారుతి సుజుకి ఆదర్శ నెక్సా జగిత్యాల సంస్థలో ప్రెసిడెంట్ రిలేషన్ మేనేజర్, సీనియర్ రిలేషన్షిప్ మేనేజర్ జగిత్యాల, మెట్పల్లిలో ఖాళీల భర్తీకై డిగ్రీ, బీటెక్, ఎంబీఏ ,డిప్లమా అర్హతలు కలిగిన1835 ఏళ్ల లోపు వయసు పై అర్హత కలిగిన ఆసక్తిగల నిరుద్యోగుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు, అభ్యర్థులు ఈనెల 6న ఉదయం 10:30 నుండి మధ్యాహ్నాం రెండు గంటల వరకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఉపాధి కల్పనాధికారి కార్యాలయం, రెండవ అంతస్తు, గది నెంబర్ 218లో జరిగే జాబ్ మేళాలో అభ్యర్థులు తమ రెస్యూమ్ పూర్తి అర్హత ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని కోరారు,

# వేములవాడ రాజన్న కోడేల సంరక్షణకు పకడ్బందీ చర్యలు

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేక పర్యవేక్షణ
## దగ్గరుండి పనులు, కోడెల ఆరోగ్య పరిస్థితి పరిశీలన

వేములవాడరూరల్ ప్రభాతవార్త:





వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలోఅకాల వర్షాలు, అనారోగ్య కారణాలు, పరిమితికి మించి ఉండడంతో పలు కోడెలు మృతి చెందగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెంటనే స్పందించారు. వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలను ఆకస్మికంగా ఇప్పటికే పలు మార్లు తనిఖీ చేశారు. వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి కోడెల సంరక్షణకు పకడ్బందీగా అన్ని చర్యలు కలెక్టర్ తీసుకుంటున్నారు. పక్కా ప్రణాళిక ప్రకారం అన్ని పనులు చేయిస్తున్నారు. గోశాల ఆవరణలో గుంతలు పడిన చోట, బురద, మిగతా స్థలాల్లో మొరం పోయించి, చదును చేయించారు. పారిశుధ్య పనులు చేయించి, పనులను స్వయంగా పరిశీలించి గోశాల ఆవరణను శుభ్రం చేయించారు. కోడెలకు మెరుగైన దాణా, పచ్చి గడ్డి అందించేలా ప్రణాళికలు సిద్ధం చేసి, త్వరగా అందేలా ఏర్పాట్లు చేశారు. 5 వెటర్నరీ వైద్యుల బృందం గోశాలలో ఉండి సేవలు అందిస్తున్నారు. పచ్చి గడ్డి సరఫరా కాంట్రాక్టర్ తో చర్చలు జరిపి రోజు సరఫరా చేసే ఒక ట్రాక్టర్ గడ్డికి బదులు, రోజు 10 టన్నుల గడ్డి వచ్చేలా ఏర్పాట్లు చేశారు.

# నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం

చందుర్తి జూన్ 3 ప్రభాతవార్త:

నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు వస్తాయని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం అన్నారు, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు రెవిన్యూ గ్రామాల నుండి ఒక్కో రెవిన్యూ గ్రామానికి ముగ్గురు చొప్పున రైతులను ఎంపిక చేసిన రైతులకు నాణ్యమైన వరి,పెసర విత్తనాలను మండల వ్యవసాయ విస్తరణ అధికారులతో కలిసి రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్తీ విత్తనాలతో దిగుబడులు తగ్గి మోసపోతున్న రైతులను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచన మేరకు రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించి ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రైతన్నకు నేస్తం కార్యక్రమాన్ని చేపట్టడం చాలా మంచి ఆలోచన విధానం



అన్నారు.శాస్త్రవేత్తల సలహా సూచనలతో పంట వేసిన నాటినుండి కోత కోసే వరకు వారి సలహా సూచనలు ఉంటాయని అన్నారు.విత్తనాలను అందుకున్న రైతులు మంచి దిగుబడిని సాధించి మిగతా రైతులందరికీ ఆదర్శంగా నిలవాలని కోరారు..ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏనుగుల లచ్చిరెడ్డి, వ్యవసాయ అధికారి అనూష ఆయా క్లస్టర్ల ఏ ఈ ఓ లు రమ్య, యోగేశ్వర్, ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు.

# చందుర్తి ఎస్సైగా రమేష్

చందుర్తి జూన్ 3 ప్రభాతవార్త:




చందుర్తి ఎస్సైగా జిల్లెల రమేష్ బదిలీపై వచ్చారు, ఇక్కడ ఎస్సైగా పనిచేసిన అంజయ్య ను వేములవాడ గ్రామీణ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేయగా వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా పనిచేస్తున్న రమేష్ ను చందుర్తికి బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మంగళవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు, రమేష్ గతంలో చందుర్తి ఎస్సైగా పనిచేశారు,

# భూ సమస్యలు పరిష్కారానికి రెవెన్యూ సదస్సు

ప్రబాతవార్త కొనరావుపేట:

దీర్ఘకాలంగా పేరుకపోయినా భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది. మంగళవారం కోనరావుపేట మండలంలోని కొలనూర్, బావుసాయిపేట గ్రామంలో తహసిల్దార్ వరలక్ష్మి ్మ, డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ ల ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. భూ యజమానులు రైతులు తమ భూ సమస్యల పరిష్కారం కోసం ఆర్జీలను పెట్టుకున్నారు. బావుసాయిపేటలో 65, కొలనూరులో 60 అర్జీలు స్వీకరించినట్లు తహసిల్దార్ వరలక్ష్మి ్మ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న రైతులు రెవెన్యూ సదస్సును సద్వినియం చేసుకోవాలని సూచించారు. అర్జీలు పెట్టుకున్న రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.



# బద్ధి పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ధి పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ధి పోచమ్మకు భక్తులు ఒడి బియ్యం, కల్లు శాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. బద్ధి పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ నేపథ్యంలో క్యూలైన్‌లను ఈవో పర్యవేక్షించారు. భక్తుల రద్దీతో బద్ధి పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది.

# రైతులకు నాణ్యమైన విత్తనాల మినీ కిట్ పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలోని రైతులకు నాణ్యమైన విత్తనాల మినీ కిట్‌ను రైతులకు మంగళవారం పంపిణీ చేశారు. విత్తన స్వయం సమృద్ధి సాధించడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కునారం ఎఆర్ఎస్ వారి ఆధ్వర్యంలో 30 వరి, 15 పెసర వెరైటీలను రైతులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఎఆర్ఎస్ సైంటిస్ట్ మధుకూర్ రావు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, మండల వ్యవసాయాధికారి జె.అనూష, వ్యవసాయ విస్తరణ అధికారులు మనీషా, శ్రీలేఖ, హారిక తదితరులున్నారు.



# వేములవాడ వార్త

## నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమం

### - మర్రిపల్లిలో విత్తనాల పంపిణీ

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:



వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో మర్రిపల్లి రైతువేదిక కార్యాలయం వద్ద నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతులకు వరి, పెసర విత్తనాలు అందించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ఇట్టి విత్తనాలు యూనివర్సిటీ ద్వారా ధ్రువీకరించబడినవి, నాణ్యమైన కల్తీ లేని విత్తనాలనీ, వీటితో రైతులు స్వయంగా విత్తనోత్పత్తి చేసుకోవచ్చునని అన్నారు. అనంతరం రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలతో మరియు అధికారులతో పంటకు సంబంధించిన విషయాలపై చర్చించి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. రైతులు ఈ కార్యక్రమంలో తెలుసుకున్న అంశాలను పాటిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, పి.మాధవి, ఏఎంసీ ఛైర్మెన్ రొండి రాజు,వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, వ్యవసాయ డివిజనల్ అధికారి రామారావు, జి.సాయికిరణ్ మండల వ్యవసాయాధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం డి.ఇనామిల్, డి. రాజు, రైతులు, మహిళలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి రెవెన్యూ సదస్సులు

చందుర్తి జూన్ 3 ప్రభాతవార్త:

భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి రెవెన్యూ సదస్సులను



ప్రభుత్వం నిర్వహిస్తుందని చందుర్తి తహసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం అనంతపల్లి తిమ్మాపూర్ గ్రామాల్లో మంగళవారం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ అనంతపల్లిలో 21, తిమ్మాపూర్ లో 32 వివిధ భూ సమస్యలపై మొత్తం 53 దరఖాస్తులను స్వీకరించినట్లు ఆయన తెలిపారు,ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, డిప్యూటీ తాసిల్దార్ శ్రీలత,ఆర్ఐలు శ్రీనివాస్, మహేందర్,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక సదస్సు

చందుర్తి,జూన్ 03: ప్రభాతవార్త:

వేములవాడ సబ్ డివిజన్ పరిధిలో కోనరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను నిర్వహించనున్నట్లు చందుర్తి సెస్ ఏఈ,మహేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ సబ్ డివిజన్ పరిధిలోని వేములవాడ పట్టణం,వేములవాడ రూరల్, అర్బన్, బోయిన్పల్లి, చందుర్తి రుద్రంగి, కోనరావుపేట మండలాలకు చెందిన వినియోగదారులకు విద్యుత్ సమస్యలపై సహకార విద్యుత్ సరఫరా సంఘం ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1.00గంట వరకు తమ విద్యుత్ సమస్యలను పరిష్కరించుకునేందుకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# డీఈఓ అవినీతిపై విచారణ జరిపి సస్పెండ్ చేయాలి

–విద్యార్థి యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా విద్యాధికారిని మాధవి అవినీతి, అక్రమాలు, అధికార దుర్వినియోగంపై విచారణజరిపి వెంటనే సస్పెండ్ చేయాలని విద్యార్థి యువజనసంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు అమరగాని ప్రదీప్ కుమార్ డిమాండ్ చేశారు. డిఈఓ అవినీతిపై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో పెద్దపల్లి కలెక్టరేట్ ముందు నిరసన చేపట్టారు. కలెక్టరేట్ ముందు బైఠాయించి, ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిఈఓ అవినీతి, అక్రమాలపై ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా జిల్లాకలెక్టర్ స్పందించకపోవడం వల్ల ప్రజా ఉద్యమం ప్రారంభించాల్సిన అవసరం ఏర్పడిరదని అన్నారు. టీచర్ ట్రైనింగ్ క్యాంపుల నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ భారీ అవకతవకలు జరిగాయని, ఇందులో డీఈఓ మాధవి కీలకపాత్ర వహించిందన్నారు. సమగ్ర శిక్షనిధుల వినియోగంలో జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా ఉన్న డిఈఓ మాధవి భారీగా అవకతవకలకు పాల్పడి దోపిడీకి తెగబడ్డారని ఆరోపించారు. కంప్యూటర్స్ కొనుగోళ్లలో ఇతర ప్రభుత్వ నిధుల వినియోగాల్లో ఆర్థిక అక్రమాలపై సంబంధిత అధికారులు సంవత్సరం క్రితమే డిఈఓ కు వ్యతిరేకంగా నివేదిక ఇచ్చారని దీన్ని తొక్కి పెట్టారని, ఆ నివేదికపై చర్యలెందుకు చేపట్టలేదో చెప్పాలని ప్రశ్నించారు. ఇన్విజిలేటర్ అవార్డుల నిర్వహణకు ప్రభుత్వం నుండి మంజూరైన లక్షలాది రూపాయల నిధులను డీఈఓ ప్రైవేట్ స్కూళ్ల నుంచి వసూలు చేసిన డబ్బుతో కార్యక్రమం నిర్వహించి, ప్రభుత్వ నిధులను జేబులో వేసుకుందని ఆరోపించారు. జిల్లా కేంద్రం లో ప్రభుత్వ అనుమతి లేకుండా లక్ష్య అనే ప్రైవేటు పాఠశాల ప్రారంభించినా చర్యలు తీసుకోకపోవడం వెనుక లావాదేవీలు జరిగాయని అనుమానించాల్సి వస్తోందని, ప్రైవేటు పాఠశాలల అక్రమాలపై చర్యలు తీసుకోవాల్సిన కీలక బాధ్యత ఉన్న ఆమె నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. డీఈఓ కార్యాలయంలో ఉన్న ఓ ఔట్సోర్సింగ్ ఉద్యోగిని వసూళ్ళ కోసం తన ఏజెంట్‌గా నియమించి, అన్ని లావాదేవీలను అతని ద్వారా నిర్వహిస్తున్నారని, అతని ఆన్‌లైన్ లావాదేవీలను పరిశీలిస్తే అసలు అవినీతి బయటపడుతుందని స్పష్టంచేశారు. జిల్లాలోని కొన్ని ప్రభుత్వ ఉపాధ్యాయులు స్థానికంగా నివసించకపోయినా హెచ్‌ఆర్‌ఏ కోసం వికారమైన పద్ధతుల్లో క్లెయిమ్ చేస్తూ వస్తున్నారని, దీనికి డీఈఓ మాధవి సహకరిస్తున్నారని, వీటిలో కూడా ఆమె వసూళ్లకు పాల్పడుతోందనితెలిపారు. జిల్లాలో ప్రభుత్వ ఉపాధ్యాయులు కొందరు అక్రమంగా ఫైనాన్స్ దందాలు చిట్టీలు నడుపుతున్నారని, దీనికోసం కమాన్ దగ్గరలోని ఒక మెడికల్‌షాపులో ఫైనాన్స్ వసూళ్ళ కోసం ప్రత్యేక పుస్తకం ఏర్పాటు చేశారని, ప్రతిరోజూ సాయంత్రం ఇందులో నుండి ఆమె వాటా వసూలు చేసుకుంటుందని ఈ విషయమై విచారణ జరిపితే డీఈఓ పాత్ర బయటపడుతుందని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒకే జిల్లాలో మూడు సంవత్సరాలకే బదిలీ అనివార్యం అయినా, డీఈఓ మాధవి గత ఐదుసంవత్సరాలుగా పెద్దపల్లిలో కొనసాగుతుండటం అనేక అనుమానాలకుతావిస్తోందని, ఆమె ఎడిగా ఇతర జిల్లాకు చెందిన వారైనా, పెద్దపల్లిలో ఎలా కొనసాగుతున్నారని ప్రశ్నిస్తూ దీనిపై విద్యాశాఖ ఉన్నతాధికారులు సమాధానం ఇవ్వాలని ప్రదీప్ కుమార్ డిమాండ్ చేశారు. ఇప్పటికైనా డీఈఓ మాధవిని తక్షణం సస్పెండ్‌చేసి, ఆమె అవినీతి కార్యకలాపాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో గూడెపు జనార్ధన్‌రెడ్డి, రాజాం మహంత క్రిష్ణ, రామగిరి మహేందర్, జంగా కిరణ్ రెడ్డి, పంజాల రవీందర్ గౌడ్, వెంకటేశ్వర్లు, కొమ్మ ఐలయ్య, పెద్దోల్ల ఐలయ్య, దాడి రవీందర్, ఆలుబోజు రాజేందర్, దొడ్డ రాజయ్య, తీగల అశోక్ గౌడ్, మేరుగు కనకయ్య, కంచి శ్రీనివాస్, ఎల్లేష్ గౌడ్, అనిల్, గంగిపెల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు .




## 6న ఖని ప్రెస్‌క్లబ్‌లో జర్నలిస్టు ఎండి.మునీర్ సంస్మరణసభ

గోదావరిఖని, ప్రభాతవార్త.




జర్నలిస్టు ఎండి.మునీర్ సంస్మరణ సభను ఈ నెల 6న గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించనున్నట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పూదరి కుమార్, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి కే.స్వామి, అక్షర ఫౌండేషన్, చేతన సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షులు మాదాసి విజయానంద్, మల్లవ్వరుల వంశీ తెలిపారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కార్మికులు, కార్మిక నాయకులు, రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, దళిత, బహుజన, స్వచ్ఛంద సంస్థలు, సాంస్కృతిక, కళా సంఘాలకు చెందినవారు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో అఖిల పక్ష నాయకులు మాట్లాడుతూ ఉత్తర తెలంగాణలోని బొగ్గు గని ప్రాంత ప్రజల పక్షాన జీవితాంతం పోరాడిన ఎర్ర సూర్యుడు మునీర్ అని కొనియాడారు. విద్యార్థి, యువజన నాయకుడిగా అలుపెరుగని పోరాటాలు చేసి అనేక సమస్యలు పరిష్కరించాడని వెల్లడిరచారు. ఈ సమావేశంలో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, అక్షర ఫౌండేషన్ అధ్యక్షుడు మాదాసి రామమూర్తి, ఐజేయు జాతీయ నాయకుడు ఎం.వంశీ, హెచ్‌ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల నారాయణ, టీబీజీకేఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పోలాడి శ్రీనివాసరావు, సిఐటియు రాష్ట్ర నాయకులు నరహరి, ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు ఐ.కృష్ణ, ఐఎఫ్‌టియు జాతీయ కార్యదర్శి కె.విశ్వనాథ్, టియుసిఐ రాష్ట్ర నాయకుడు తోకల రమేష్, సింగరేణి ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్ పులిమోహన్, అరసం రాష్ట్ర కార్యదర్శి ఏలేశ్వరం వెంకటేశ్వర్లు, ప్రజానాట్యమండలి నాయకుడు రాజయ్య, మాల మహానాడు మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ కుమార్, అంబేద్కర్ విజ్ఞాన పరిషత్ అధ్యక్షుడు ఎరుకల లక్ష్మయ్య, నాయకులు సత్యనారాయణ, రెడ్డి, రాజమోళి, పులిపాక శంకర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలను పరిష్కరించేందుకే భూభారతి

మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్


మంథని రూరల్ ప్రభాతవార్త:




భూ సమస్యలను పరిష్కరించేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని అమలు చేస్తున్నారని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు జూన్ 3 నుంచి జూన్ 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో భాగంగా మంథని మండలం పుట్టపాక గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. భూముల పత్రాలు సర్వేలు, రిజిస్ట్రేషన్లలో ఏర్పడిన లోపాలను సరిచేసి రైతులకు న్యాయం చేయడమే ఈ భూభారతి ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఎన్నికలకు ముందు మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిల్ల శ్రీధర్ బాబు ఇచ్చిన హామీ మేరకు భూభారతి అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ సదస్సులో డిప్యూటీ తహసిల్దార్ రాంబాబు, ఆర్ ఐ సదయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న లక్ష్యపాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి పట్టణంలోని లక్ష్య పాఠశాల యాజమాన్యం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఏబీవిపి కరీంనగర్ విభాగ్ కన్వీనర్ అజయ్ అన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ప్రారంభించిన లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాలపైన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారికి, కలెక్టర్‌కు ఎబివిపి నాయకులు వినతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ నుండి అనుమతులు పొందని పాఠశాలను పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు ప్రారంభించడం పట్ల తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కార్పొరేట్ పాఠశాలకు వత్తాసు పలుకుతూ విద్యాశాఖ నుండి ఎలాంటి అనుమతులు పొందకుండా పెద్దపల్లి పట్టణం సురభికాలనీలో లక్ష్య ఇంటర్నేషనల్, ఐడియల్ అను రెండు పేర్లతో పాఠశాలను ఏర్పాటు చేసి అడ్మిషన్లు చేస్తున్నారని అన్నారు. వెంటనే పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే విజయరమణారావు స్పందించి అనుమతులు లేని కారణంగా ప్రారంభించినదుకు పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయించాలని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో ఎబివిపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్, నాయకులు అరవింద్, సాయి తేజ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## బోయిని పేట అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

మంథని మత్స్యశాఖ అధ్యక్షులు పోతరవేని క్రాంతి కుమార్

మంథని ప్రభాతవార్త:



మంథని మున్సిపల్ పరిధిలోని 6 వ వార్డ్ బోయిన్ పేట్ అభివృద్ధి పనుల పైన ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని మంథని మత్స్యశాఖ అధ్యక్షులు పోతరవేని క్రాంతికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బోయిన్‌పేట్ కు ప్రధాన రహదారిలా ఉన్న రెండు రోడ్లకు కలిపి ఉన్న రహదారిని గత సంవత్సర కాలంగా నత్తనడకన పనులు చేస్తూ ఇటీవల రెండునెలల క్రితం కంకరవేసి వదిలేసి ఇప్పటివరకు దానిని పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బోయిన్ పేట్ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని ఆయన తెలిపారు.

## ఎన్‌పిడిసిఎల్ ఉద్యోగులకు ఉచిత మెగా వైద్య శిబిరం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లిలోని ఎన్‌పిడిసిఎల్ ఉద్యోగులు, సిబ్బందికి కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని ఎన్‌పిడిసిఎల్ ఎస్ఈ మాధవరావు ప్రారంభించారు. ఈ శిబిరంలో 120 మందికి వైద్యులు డాక్టర్ అనీష్ పబ్బ, లోకేష్‌లు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, ఎన్‌పిడిసిఎల్ డిఈలు రవి, తిరుపతి, ఉద్యోగులు, సిబ్బంది, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్ రాజ్ పల్లి లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

జూలపల్లి, ప్రభాతవార్త:

జూలపల్లి మండలం బాల్‌రాజ్ పల్లి గ్రామంలోని నల్ల పోచమ్మ ఆలయం నుండి ఊరుపోచమ్మ ఆలయం వరకు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావుచొరవతో కలెక్టర్ స్పెషల్ ఫండ్ నుండి ఐదులక్షల రూపాయల నిధులు మంజూరు కాగా మంగళవారం రోజున సీసీ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది. ఈకార్యక్రమానికి మాజీ ఉప సర్పంచ్ ఆదువాల తిరుపతి, మార్కెట్ డైరెక్టర్ కొరుకంటి అంజమ్మ మల్లయ్య, కొల్లూరిస్వామి, కొరుకంటి హరికిషన్, గసికంటి గంగయ్య, నలిగేటి కొమురయ్య తదితరులుపాల్గొన్నారు.

## భూముల సమస్యలను పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు

న్ గొల్లపల్లి, ప్రభాతవార్త

:చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న భూమి హక్కుల సమస్యలను పరిష్కరించేందుకే భూ భారతి రెవెన్యూ సదస్సు లు నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో మధుసూదన్ అన్నారు. భూ సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కరించే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన రెవెన్యూ సదస్సు లు మంగళవారం గొల్లపల్లి మండలంలోని వెంగళాపూర్, అబ్బాపూర్ గ్రామాలలో నిర్వహించారు. వెంగళపూర్లో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సు ను ఆర్డిఓ మధుసూదన్ పరిశీలించారు. దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించి ప్రతి దరఖాస్తుకు రశీదు అందజేయాలని సూచించారు. ధరణి పోర్టల్ స్థానం లో భూబారతి పోర్టల్ 2025 ప్రారంభించగా కొత్త రెవెన్యూ చట్టం పై రైతులకు అవగాహన కల్పించారు. రెవెన్యూ సదస్సు లు ఈ నెల 20 వ తేదీ వరకు నిర్వహించి దరఖాస్తులు స్వీకర్నిచటం జరుగుతుందన్నారు. మంగళవారం



రోజున తహశీల్దార్ వరందన్ నేతృత్వం లో మండలం లో రెండు టీములుగా ఏర్పడి సదస్సు లు నిర్వహించారు టీమ్ లీడర్లు గా తహశీల్దార్ వరందన్, ఆర్ ఐ జీవన్ లు ఉన్నారు. వెంగళాపూర్, అబ్బాపూర్ గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సు లలో వెంగళాపూర్ లో 72, అబ్బాపూర్ లో 30 రెవెన్యూ సమస్యలపై దరఖాస్తులు వచ్చినట్టు తహశీల్దార్ వరందన్ తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఆర్ ఐ లు, జీవన్ , అనూష , రెవెన్యూ సిబ్బంది సిబ్బంది ఉ వ లు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

ధర్మపురి, ప్రభాతవార్త.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని బ్రాహ్మణ సంఘ భవనంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ సంస్థాగత సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతంగా ఉండాలని ప్రతి కార్యకర్త పార్టీ కోసం అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. గ్రామస్థాయి, మండల స్థాయి అధ్యక్షులుగా పోటీ చేయాలనుకున్నవారు దరఖాస్తు చేసుకోవాలని, పార్టీ ఎన్నికల పరిశీలకులు పూర్తి వివరాలు సేకరించి అధిష్టానం సూచన మేరకు



నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. పార్టీ అధిష్టానం మేరకు ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. అంకితభావంతో కష్టపడిన వారికి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ ఎన్నికల పరిశీలకులు కత్తి వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజన్ కుమార్, నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ అడ్లూరి గొల్లపల్లి,

ప్రభాతవార్త :గొల్లపల్లి

మండల కేంద్రం తో పాటు మండలంలోని శ్రీరాములపల్లి లో అనారోగ్యం ఇతర కారణాలతో మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండల కేంద్రానికి చెందిన పీసు రాజిరెడ్డి, నల్ల పెద్ద గంగారెడ్డి, చెవులమద్ది రాజయ్య, ఎనగందుల జయంతి, పడాల రామక్క లు శ్రీ రాములపల్లె లో మామిడిపల్లి లచ్చన్న లు అనారోగ్యం ఇతర కారణాలతో మృతిచెంద గా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గొల్లపల్లి మండల కేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న చెవులమద్ది రాజయ్యను పరామర్శించి ఆరోగ్య విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు ఆరోగ్యం



పట్ల జాగ్రత్తలు వహించాలని సూచించారు. తొందరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, ఇబ్రాజపల్లి మాజి సర్పంచ్ చిర్ర గంగాధర్, ఏ ఎం సి డైరెక్టర్లు కట్ట లక్ష్మణరావు, జెరిపోతుల కొమురయ్య, తడగొండ విజయ్, చిర్ర దిలీప్, రాపల్లి గంగన్న , చెవులమద్ది గంగాధర్, సుద్దాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుకు అనూహ్య స్పందన

### భూ సమస్యల పై రైతుల వినతి,

ఎండపల్లి ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కొత్త రెవెన్యూ చట్టం భూభారతి(ఆర్ ఓ ఆర్)అమలులో భాగంగా మంగళవారం నుంచి రాష్ట్రమంతటా రెవెన్యూ సదస్సు లను ప్రభుత్వం నిర్వహిస్తుంది. మండలంలోని సూరారం గ్రామంలో, రెవిన్యూ సదస్సు లను ఇంచార్జి తాసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించగా రైతులు తమకు సంబంధించిన భూ సమస్యలను లిఖితపూర్వకంగా సదస్సు లో దరఖాస్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూ సమస్యలకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న భూభారతి చట్టంతో పరిష్కారం అవుతాయని భూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని అన్నారు.



భూ భారతి సదస్సు లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రెవెన్యూ అధికారులు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యాలయాల్లో 3 19 వరకు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సదస్సు లు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## పారిశుధ్య సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ

గోదావరిఖని, ప్రభాతవార్త.

పారిశుద్ధ్య సిబ్బంది సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం ఎన్టీపీసీ మిలీనియం హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగంలో డ్రెయిన్ క్లీనర్‌లుగా పని చేస్తున్న 18 మందికి ఆయుష్మాన్ హెల్త్ కార్డులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా వచ్చే రూ.10 లక్షల రూపాయలకు అదనంగా ఆయుష్మాన్ హెల్త్ కార్డ్ ద్వారా మరో ఐదు లక్షల వరకు నగదు రహిత వైద్య సేవలు అందుకోవచ్చని తెలిపారు. త్వరలోనే మరికొంత మంది డ్రెయిన్ క్లీనర్లకు కూడా ఈ కార్డులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు వైద్య సంస్థల సహకారంతో పారిశుద్ధ్య కార్మికుల కొరకు వైద్య శిబిరాలు కూడా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, ఇఇ రామన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం, కుమార స్వామి, కిరణ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త

## నాణ్యమైన వరి వంగడాలతోనే అధిక దిగుబడులు

గొల్లపల్లి, ప్రభాతవార్త



:రైతులునాణ్యమైన వరి విత్తనాలను ఎంపిక చేసుకొని అధిక దిగుబడులు సాధించాలని నోడల్ ఆఫీసర్ ప్రొ“ సైదా నాయక్ సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమం గొల్లపల్లి మండల కేంద్రంలోని రైతువేదిక లో నిర్వహించారు. ప్రతి ఒక్క రెవెన్యూ గ్రామం నుండి ముగ్గురు చొప్పున అభ్యుదయ రైతులను గుర్తించి వారికి నాణ్యమైన వరి, పెసర విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటించి మంచి పంట దిగుబడిని సాధించాలన్నారు. రైతులు ముందస్తు వ్యవసాయాన్ని అలవాటు చేసుకోవడం వల్ల అధిక దిగుబడులు పొందడమే పాటు పకృతి వైపరీత్యాలనుండి తట్టుకొని రైతు లబ్ధి పొందేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారిణి కరుణ, ఏ ఇ వో లు కాసారపు అశ్విని, సంధ్య, శివలీల, గంగాధర, వంశీ రైతులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు మరియు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కృతజ్ఞతలు

ధర్మారం ప్రభాతవార్త

ధర్మారం మండలంలో 2025 జూన్ 3 న గత కొంతకాలంగా ప్రైవేట్ పాఠశాలల నూతన పర్మిషన్లు మరియు అప్గ్రేడేషన్లు నిలుపుదల చేసిన విషయం తెలిసిందే ఈ సందర్భంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చొరవతో మే నెలలో మళ్లీ అవకాశం కల్పించారని తద్వారా రాష్ట్రవ్యాప్తంగా పలు పాఠశాలలు లబ్ధి పొందాయని తెలంగాణ గుర్తింపు పాఠశాలల సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ సిరిపురం సత్యనారాయణ తెలియజేశారు. మంత్రి శ్రీధర్ బాబు మరియు లక్ష్మణ్ కుమార్ కు ప్రైవేట్ పాఠశాలల సంఘం తరఫున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు

## అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి

గొల్లపల్లి, ప్రభాతవార్త :

అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గొల్లపల్లి మండలంలోని శ్రీరాములపల్లిలో నిర్మించిన అంబేద్కర్ విగ్రహాన్ని మాజి మంత్రి జీవన్ రెడ్డి తో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ విప్ మాట్లాడారు. ఒక పేద దళిత కుటుంబంలో పుట్టి దేశ రాజ్యాంగాన్ని రచించే స్థాయికి ఎదిగిన అంబేద్కర్ జీవితం భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయడమే కాకుండా వారి జీవితాల నుంచి స్ఫూర్తి పొందాలన్నారు. దేశంలోని ప్రతీ పౌరుడు స్వేచ్ఛగా జీవిస్తున్నాడంటే అది అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ఫలమే అన్నారు. దేశంలో ఉన్న అన్ని వర్గాల వారికి సమన్యయం, సమాన అవకాశాలు చేకూర్చే విధంగా రాజ్యాంగాన్ని రూపొందించారని ప్రజాస్వామ్య పరిరక్షకునిగా, సంఘసంస్కర్తగా, మహామేధావిగా విఖ్యాతుడైన డాక్టర్ అంబేద్కర్ స్మృతికి నివాళులర్పిస్తూ, ఆ మహనీయునికి ఖి భారతరత్న ఖి అవార్డును ఇవ్వడం జరిగిందని రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ ఏర్పాటు సాధ్యమైందని అన్నారు. ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి , పెగడపెల్లి ఏ ఎం సి చైర్మన్ లు బీమ సంతోష్, బుర్ర రాములు గౌడ్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, మాజి అధ్యక్షులు తాంద్ర సురేందర్, జిల్లా మాజి గ్రంథాలయ చైర్మన్ కటారి చంద్ర శేఖర్ రావు, మాజి సర్పంచులు నేరెళ్ల గంగారెడ్డి, చిర్ర గంగాధర్, నాయకులు రాపల్లి గంగన్న, రాష్ట్ర, జిల్లా, మండల, అంబేద్కర్ సంఘం నాయకులు, పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ప్రణాళిక బద్ధంగా భూ సేకరణ ప్రక్రియ చేపట్టాలి

### శ్రీపాద మార్గ్ బైపాస్ రోడ్డు మార్కింగ్ త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

మంథని ప్రభాతవార్త:

మంథని పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులకు అవసరమైన భూమిని ప్రణాళిక బద్ధంగా సేకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని ప్రాంతంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు అవసరమైన భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అంగులురు శివారు వద్ద మంథని లో రోడ్లు భవనాల శాఖ ద్వారా చేపట్టే శ్రీపాద మార్గ్ బైపాస్ రోడ్డు నిర్మాణానికి అనువైన భూములు, ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న 70 ఎకరాల భూమి, మంథని పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు కోసం అనుకూలంగా ఉన్న భూమిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ మంథని పట్టణంలో శ్రీపాద మార్గ్, బైపాస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి అనువైన భూమి రోడ్లు భవనాల శాఖ అధికారులు వెంటనే మార్కింగ్ చేయాలని, ఆర్ అండ్ బి మార్కింగ్ ప్రకారం రెవెన్యూ అధికారులు ఎంజాయ్మెంట్ సర్వే చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. బైపాస్ రోడ్ నిర్మాణానికి ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీ చేసేందుకు 10ఏ మినహాయింపు సాధించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. అంగులూరు శివారులో ఇండ స్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న 70 ఎకరాలు సేకరణ కోసం ఎంజాయ్మెంట్ సర్వే ప్రారంభించాలని, పరిశ్రమల జోనల్ మేనేజర్ నుంచి మినహాయింపు తెచ్చుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మంథని పట్టణంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు తయారు చేసి సమర్పించాలని కలెక్టర్ సర్వేయర్లకు తెలిపారు. అభివృద్ధి పనులకు





సంబంధించి భూసేకరణ పనులను ప్రణాళిక బద్ధంగా ఎటువంటి ఇబ్బందులు రాకుండా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

### అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

### నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### అధికారులు ప్రతిరోజు తనిఖీలు చేయాలి ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

పట్టణాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష ్యమని జగి త్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణ 2వ వార్డు, 18 వార్డు, 17 వ వార్డులకు సంబంధించి టి యు ఎఫ్ ఐ డి సిఫేస్ 1 లో భాగంగా 20 లక్షల నిధులతో మంగళవారం బీటీ రోడ్డు అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ రైసింగ్ తెలంగాణ 2047 కార్యక్రమం లో భాగంగా 100 రోజుల పట్టణ ప్రణాళిక అవగాహన ర్యాలీ లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల అభివృద్ధికి అత్యధిక నిధులు మంజూరు చేయటం జరిగింది అన్నారు పట్టణంలో రోడ్లు ఎక్కడ వెడల్పు ఉంటే అక్కడ అభివృద్ధి సాధ్యంగెలిపించిన ప్రజల రుణం పట్టణం అభివృద్ధి చేసి తీరుస్తా.. జగిత్యాల పట్టణ నలువైపులా మార్కెట్ లు అభివృద్ధి చేశాం.ఎన్నో ఏళ్లుగా రైతు బజార్ మూలనపడితే వినియోగం లోకి తీసుకువచ్చాం.విద్యానగర్ స్కూల్ జోన్ ను మార్చి రెగ్యులర్ చేయటం వల్ల నేడు ఇళ్ల నిర్మాణాలకు చట్ట బద్దంగా అనుమతులు, బ్యాంకు లోన్ లు



వస్తున్నాయి.4520 మంది నిరుపేదల కోసం డబల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించాం.పాత బస్టాండ్ నుండి తిప్పన్న పెట్ రోడ్డు బ్లాక్ స్పాట్ రోడ్డు 16.5 కోట్లు మంజూరు అయ్యాయి.ముఖ్యమంత్రి సహకారం తో జగిత్యాల పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు ఎమ్మెల్యే.పట్టణ పరిశుభ్రత పచ్చదనం అందరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన ,మాజీ కౌన్సిలర్ లు బద్దం లతా జగన్,చుక్క నవీన్, ఏ ఇ అనిల్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువల జ్యోతి లక్ష్మణ్,గిరి నాగభూషణం, పురుషోత్తం రావు,బాలే శంకర్ ,క్యాదసు నాగయ్యా,శరత్ రావు, నారాయణ రెడ్డి, ముస్కు ఎల్లారెడ్డి,రమేష్, సత్యనారాణ రెడ్డి,చంద్రయ్య,ఏ ఇ అనిల్, ఏ ఓ శ్రీనివాస్, టి ఎం సి రజిత,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు,వార్డు ప్రజలు, తది తరులు పాల్గొన్నారు.

## సజావుగా ప్రైవేట్ సర్వేయర్లకు శిక్షణ అందించాలి

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రైవేటు సర్వేయర్లకు 2లైసెన్స్ అందించేందుకు అవసరమైన శిక్షణ సజావుగా అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలంలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రైవేట్ 2లైసెన్స్ సర్వేయర్లకు జరుగుతున్న శిక్షణ శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ, భూ భారతి చట్టం ప్రకారం భూ క్రయ విక్రయాలకు, మ్యూటేషన్ కోసం తప్పనిసరిగా భూమి మ్యాప్ జత చేయాల్సి ఉంటుందని, ఆధునిక సాంకేతిక పద్ధతులను వినియోగించి భూ సర్వే నిర్వహించే మ్యాప్ తయారు చేసేందుకు ప్రైవేట్ సర్వేలకు ప్రభుత్వం అనుమతి అందిస్తూ 2లైసెన్స్ విధానాన్ని ప్రవేశ పెడుతుందని, ఇందులో భాగంగా ముందస్తుగా 6000 లకు పైగా ప్రైవేట్ సర్వేలకు 2లైసెన్స్ జారీ చేసేందుకు ప్రభుత్వం శిక్షణ అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో రెండు బ్యాచ్ లలో 112 మంది ప్రైవేట్ సర్వేయర్లకు భూ భారతి చట్టం , ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ సర్వే పద్ధతుల పై మే 26 నుంచి జ్యూలై 26 పాటు రెండు నెలలు సుదీర్ఘంగా శిక్షణ అందిస్తామని, శిక్షణ అనంతరం ప్రైవేట్ సర్వేయర్లకు ప్రభుత్వం 2లైసెన్స్ జారీ చేస్తుందని, ప్రభుత్వ భూముల సర్వే నిర్వహించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. భూ భారతి చట్టం పకడ్బందీగా అమలు చేసేందుకు సర్వేయర్ల అవసరం చాలా ఉంటుందని, శిక్షణ సజావుగా సంపూర్ణంగా అందేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, డిప్యూటీ ఐఒఎస్ గణపతి, రఘుపతి అనిల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు



### భూ సమస్యలు లేని రాష్ట్రంగా

# తీర్చిదిద్దుటకే భూ భారతి

### జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

మెట్ పల్లి/ఇబ్రహీంపట్నం,ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం భూ సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుటకై ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం2025,భూభారతి నియమావళి 2025 అమలు పరచుట జరిగిందని,రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు.మండలంలోని పెద్దాపూర్, ఇబ్రహీంపట్నం మండలంలోని ఫకీర్ కొండాపూర్ గ్రామాల్లో జరుగుతున్న భూ భారతి రెవెన్యూ గ్రామ సభలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మంగళవారం పరిశీలించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జూన్3 నుండి రాష్ట్ర వ్యాప ్తముగా రెవెన్యూ సదస్సులను నిర్వహించుటకై ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం జరిగిం దని,అందులో భాగముగా మెట్పల్లి డివిజన్ లోని అన్నీ మండలాలలోని రెవెన్యూ గ్రామాలలో జూన్3 నుండి జూన్20 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈసదస్సులలో రెవెన్యూ అధికారుల బృందాలు రెవెన్యూ గ్రామాల వారీగా సందర్శించి,రైతుల నుండి భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుంది అన్నారు.కావున రైతులందరు భూ సమస్యల అర్జీలతో పాటు సంబంధిత పత్రాలు జత చేసి అధికారులకు అందచేయాలని ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెట్పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్,మెట్పల్లి,ఇబ్రహీంపట్నం తహసీల్దార్ లు శ్రీనివాస్, వరప్రసాద్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా అధికారులు, సిబ్బంది పని చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం ఎమ్మెల్యే వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై ఎన్టీపీసీ మిలినీయం హాల్లో సమీపేద ప్రజల సంక్షేమం, రామగుండం నగర అభివృద్ధి లక్ష ్యంగా అధికారులు, సిబ్బంది పని చేయాలని రామగుండం ఎమ్మెల్యే అన్నారు. ఎన్టీపీసీ మిలీనియం హాల్లో మంగళవారం రామగుండం నగర పాలక సంస్థతోపాటు వివిధ విభాగాల అధికారులు, సిబ్బందితో నగరంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమిషనర్ (ఎఫ్ఎసి) జె.అరుణ శ్రీతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన తరువాత నగరంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడంతోపాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు. వీటన్నింటినీ ప్రజల్లోకి తీసుకువెళ్ళి వివరించాల్సిన భాధ్యత క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న మున్సిపల్, వార్డు అధికారులు తీసుకోవాలని అన్నారు. అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు దక్కేటట్లు క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలని వార్డు అధికారులకు సూచించారు. అధికారుల పని తీరుతో ప్రభుత్వ గౌరవ ప్రతిష్టలు పెరుగుతాయని అన్నారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలతో ప్రజల ఆరోగ్యం, నగర సౌందర్యం ముడిపడి ఉన్నందున ఎలాంటి లోటు పాట్లు లేకుండా పటిష్టంగా పారిశుద్ధ్య సేవలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో ఏసిపిలు ఎం.రమేష్, సిహెచ్.శ్రీనివాస్, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, ఎస్ఇ శివానంద్, ఇఇ రామన్, ఏసిపి శ్రీ హరి, రామగుండం తహశీల్దార్ దత్తు ప్రసాద్, ఎన్టీపీసీ అధికారులు మయాంక్, బాల సుబ్రహ్మణ్యన్, సూర్యనారాయణ, ప్రవీణ్ చౌదరి, సింగరేణి అధికారులు వసంత్ కుమార్, సునీత, ధనుంజయ్, సాంబశివ రావు, కుమార స్వామి, సత్యా రావు, ఎన్పిడిసిఎల్ డిఇ ప్రభాకర్, ఎడిఇలు వెంకటేశ్వర్లు, రమేష్, డిఎఫ్ఓ శివయ్య, ఎఫ్ఆర్ఓఎం వి.నాయక్, ఆర్ అండ్ బి అధికారులు జావీద్, హెచ్కెఆర్ ప్రాజెక్ట్ మేనేజర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో పడి మహిళా రైతు మృతి

## -- అక్రమ మట్టి తవ్వకాలతో జరిగిన ప్రమాదం

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలం మర్రిపల్లి గూడెం గ్రామ శివారులోని నడింకుంట చెరువులో పడి మహిళా రైతు తోట సుగుణ(53) మృతి చెందింది.

కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.... సోమవారం సాయంత్రం గేదెలకు నీళ్లు పెట్టడం కోసం చెరువు వద్దకు తీసుకువెళ్లగా ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందింది. రాత్రి అయిన ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు సోమవారం రాత్రి అంతా వెతికిన ఆచూకీ లభించలేదు. మంగళవారం ఉదయం మళ్లీ వెతుకుతుండగా చెరువు వద్ద మృతదేహం తేలి ఉండడాన్ని గమనించిన కుటుంబ సభ్యులు స్థానికుల సహాయంతో చెరువుల నుండి వెలికి తీశారు. నిత్యం వ్యవసాయ పనులతో నిమగ్నమై అందరితో కలివిడిగా ఉండే మహిళ మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతురాలికి భర్త, ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. గ్రామాల్లో విచ్చలవిడిగా ఎలాంటి అనుమతులు లేకుండా జెసిబిల ద్వారా మట్టి తవ్వకాలు జరుపుతుండడంతో ప్రమాదాలకు నిలయంగా చెరువులు మారుతున్నాయని, చెరువుల్లో భారీ స్థాయిలో మట్టి తీస్తుండడంతో గుంతలు ఏర్పడి ఎక్కడ గుంత ఉందో.... ఎక్కడ నీళ్లు ఉన్నాయో తెలియని పరిస్థితుల్లో చెరువులు నెలకొన్నాయని, అధికారులు వెంటనే స్పందించి చెరువుల రక్షణకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# రైతుల ప్రయోజనలకై భూ భారతి

## -- తహశీల్దార్ సురేష్

**కమలాపూర్, ప్రభాత వార్త:**

రైతుల ప్రయోజనలకై భూ భారతి చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందని తహశీల్దార్ సురేష్ తెలిపారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా కమలాపూర్ మండలంలోని మాదన్నపేట గ్రామంలో మంగళవారం రెవెన్యూ అధికారులు, రైతుల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. ఈ సదస్సుకు




తహశీసిల్దార్ సురేష్ అధ్యక్షత వహించగా కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సురేష్ మాట్లాడుతూ భూభారతి చట్టంతో రైతులకు కలిగే ప్రయోజనాలను తెలుసుకోవాలన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం ఈ సదస్సులో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను పరిశీలించి రైతులకు ప్రయోజనం కలిగేలా చూస్తామన్నారు. ఝాన్సీ రాణి రవీందర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ తో రైతులు నరకాన్ని అనుభవించారని, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి వెబ్‌సైట్ లో రైతుల సమస్యలన్నీ సునాయాసంగా పరిష్కారం అవుతాయని తెలిపారు. భూ భారతిలో ప్రతి సమస్యకు పరిష్కారం ఉందని, రైతులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ శోభారాణి, ఆర్ఐ లు శ్రీనివాస్, సమ్మయ్య, రెవెన్యూ సిబ్బంది, మాదన్నపేట మాజీ సర్పంచ్ గుండపు చరణ్ పటేల్, మార్కెట్ డైరెక్టర్ యాకూబ్ పాషా, కాంగ్రెస్ నాయకులు అబ్బారవేని అనిల్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారం కోసం రెవిన్యూ సదస్సులు

## -- తహశీల్దార్ రజిత

**వీణవం, ప్రభాత వార్త:**

గ్రామాలలో ఉన్న ప్రజల వివిధ భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకోవడానికి, వాటిపై అవగాహన కల్పించడానికి ఈనెల 3 నుండి 20వ తేది వరకు రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ అంబటి రజిత తెలిపారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ.... భూభారతి వెబ్‌సైట్ లో రైతుల సమస్యలన్నీ సునాయాసంగా పరిష్కారం అవుతాయని తెలిపారు. భూ భారతిలో ప్రతి సమస్యకు పరిష్కారం ఉందని, రైతులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సదస్సులో 155 మంది రైతులు వివిధ భూ సమస్యలపై దరఖాస్తులు చేసుకున్నారు.

-- రెవెన్యూ సదస్సును సందర్శించిన ఆర్‌డివో....

వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో మంగళవారం జరిగిన రెవెన్యూ సదస్సును హుజురాబాద్ ఆర్‌డివో రమేష్ బాబు సందర్శించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారులు చేసుకున్న భూ సమస్యలపై రైతులకు అవగాహన కల్పించారు. అంతేకాకుండా దరఖాస్తులు చేసుకున్న తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్ధార్ ఎండి. నిజామొద్దిన్, సిబ్బంది పాల్గొన్నారు.



# వల్భాపూర్ లో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ శిక్షణా కార్యక్రమం

**వీణవంక, ప్రభాత వార్త:**

కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సంపన్న రైతు దేశానికి గర్వ కారణం అనే ఉద్దేశ్యంతో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ అనే కార్యక్రమంను మే 29 నుండి జూన్ 12 వరకు అనగా 15 రోజులు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ వ్యవసాయ, అనుబంధ రంగాలలో నూతన




సాంకేతిక పరిజ్ఞానం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి రైతులకు నేరుగా శాస్త్రవేత్తలు అవగాహన కల్పించడం జరుగుతుంది. దీనిలో భాగంగా మంగళవారం ఉదయం కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంట, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వల్భాపూర్, రెడ్డిపల్లి, ఘన్ముకుల గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు పంటల సాగులో ఎదురవుతున్న సమస్యలను, నూతన సాంకేతిక పరిజ్ఞానం గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి నుండి డా. కృష్ణవేణి, కేవికే నుండి డా. వెంకటేశ్వర రావు, సీనియర్ శాస్త్రవేత్త, డా. మహేష్, శాస్త్రవేత్త ప్రభాకర్, ఫిషరీస్ శాస్త్రవేత్త శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి గణేశ్, సంగీత పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారం.

## పరకాల ఆర్డీవో కె.నారాయణ.

**శాయంపేట,జూన్ 3, (ప్రభాతవార్త)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరం జరుగుతాయని పరకాల ఆర్డిఓ కె నారాయణ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని పత్తిపాక గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సును శాయంపేట ఎమ్మార్వో కల్వల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరకాల ఆర్డీవో నారాయణ హాజరై రెవిన్యూ సదస్సులో ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సంబంధిత సమస్యలు ఉన్నట్లయితే నేరుగా రెవెన్యూ సదస్సులో అర్జీ చేసుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం తహసిల్దార్ సత్యనారాయణ మాట్లాడుతూ భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా 153 మంది రైతుల అర్జీలను స్వీకరించినట్లు తెలిపారు. రైతులు యొక్క సమస్యలను పరిశీలించి అర్జీలకు నోటీసులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహాసిల్దార్ ప్రభావతి, ఎమ్మార్ఐ రమేష్, ఆర్ ఐ రమేష్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




# మొదటి రోజు ప్రశాంతంగా భూ భారతి రెవెన్యూ సదస్సు

## -- త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తాం

## -- తహశీల్దార్ వెంకట్ రెడ్డి

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మండలంలో జూన్ 3 నుండి ప్రారంభమైన రెవెన్యూ భూ భారతి సదస్సును ప్రజలు రైతులు ప్రశాంతంగా వినియోగించుకున్నట్లు మండల తహశీల్దార్ నల్ల వెంకట్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని విలాసాగర్ గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సును



నిర్వహించామని ఆయన తెలిపారు. విలాసాగర్ గ్రామపంచాయతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సుకు గ్రామంలోని రైతులు 71 దరఖాస్తులను అందించారని తెలిపారు. రైతు సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని దీనిపై ప్రజలకు గతంలోనే అవగాహన కల్పించడం జరిగిందని ఇప్పుడు కూడా ప్రతి గ్రామంలో జరగబోయే భూభారతి సదస్సుకు ముందు రోజే మా సిబ్బంది ఆ గ్రామంలో ఉన్న రైతులకు అవగాహన కల్పించి వారికి అప్లికేషన్లు అందించడం జరుగుతుందని, రైతు సమస్యలను అప్లికేషన్ ద్వారా సదస్సులో అందిస్తే సరిపోతుందని తహశీల్దార్ తెలిపారు. మంగళవారం నిర్వహించిన భూభారతి సదస్సును హుజురాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి సందర్శించారని అన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో సదస్సు నిర్వహించడం రైతులు సహకరించడం శుభసూచకమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకట్ రెడ్డి, డిప్యూటి తహశీల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు సత్యనారాయణ, శంకర్, ఎంపిఎస్ఓ, రెవిన్యూ సిబ్బంది, సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాల వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య

**ఐనవోలు,ప్రభాతవార్తా**

బోవు వర్షాకాల వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఆశా వర్కర్లకు దిశ నిర్దేశం చేశారు.మంగళవారంఐనవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రా న్ని సందర్శించి హాజర్ రిజిస్టర్ పరి శీలించారు.ముందుగా ఆశ దినో త్స వ కార్యక్రమాన్ని నిర్వహించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త దంపతులకు తాత్కాలిక కు టుంబ నియంత్రణ పద్ధతులు,సు రక్షి త గర్భస్రావం గురించి తెలియ జేయాలన్నారు.రాబోయే వర్షాకాల వ్యాధులపై దోమలు,ఈగలు కలు షిత నీరు ,కలుషిత ఆహారం ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచిం చారు.దోమలు పుట్టకుండా,కు ట్టకుండా ప్రతి మంగళవారం ,శుక్రవారం.. డ్రై డే కార్యక్రమం నిర్వహించాలన్నారు.సురక్షి తమైన సాధారణ ప్రసూతి సేవలు అందిం చాలని గవర్నమెంట్ ఆసుపత్రి సా ధారణ ప్రసవాలను ప్రోత్స హిం చాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు, పల్లె దవాఖాన వైద్యాధికారులు డాక్టర్ సరిత, డాక్టర్ పర్వీన్, విజయలక్ష్మి గారు, హెచ్ ఈ ఓ శ్రీనివాస్, నర్సింగ్ ఆఫీసర్లు సరి త ,రోజా ,సుజాత, మమత హెల్త్ సూపర్వైజర్లు రమాదేవి,శ్రీనివా స్ ,మార్గరెట్ ఫార్మసీ ఆఫీసర్ మరియు ల్యాబ్ టెక్నీషియన్ స్వరూప రాణి శ్రీధర్ ,హెల్త్ అసిస్టెంట్లు కృష్ణమూర్తి, సతీష్ చారి ,నవీన్ ఆసుపత్రి సిబ్బంది, ఆశ కార్యకర్తలు



# ఆయిల్ ట్యాంకర్ - గ్యాస్ ట్రాలీ ఢీ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామ శివారులో కరీంనగర్ - వరంగల్ రాష్ట్ర రహదారిపై మంగళవారం ఆయిల్ ట్యాంకర్ గ్యాస్ ట్రాలీని



ఢీ కొట్టింది. ఈ సంఘటనలో ఆటో ట్రాలీ బోల్తా పడడంతో రోడ్డుపై సిలిండర్లు చెల్లాచెదురయ్యాయి. కాగా రోడ్డుపై పడిన సిలిండర్లు కొన్ని గ్యాస్ లీక్ అయ్యాయి. ఒక సిలిండర్ ఆయిల్ ట్యాంకర్ కిందికి వెళ్లిపోయింది. ఈ సంఘటనలో సిలిండర్లు పేలి ఉంటే తీవ్రమైన ప్రమాదం జరిగే అవకాశం ఉండేది. గ్యాస్ సిలిండర్ ల నుంచి గ్యాస్ లీక్ అయినప్పటికి అవి పేలకపోవడం అదృష్టంగా భావించవచ్చు. కాగా ట్యాంకర్ డ్రైవర్ పారిపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రైతు సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు

## -- తహశీల్దార్ కనకయ్య

రైతు సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులను రైతులు ఉపయోగించుకోవాలని హుజురాబాద్ తహశీల్దార్ కే. కనకయ్య అన్నారు. భూ భారతి చట్టంపై మంగళవారం నుండి హుజురాబాద్ మండలంలో




రెవెన్యూ సదస్సులు ప్రారంభమైనట్లు ఆయన తెలిపారు. మొదటి రోజు మండలంలోని ధర్మరాజు పల్లి గ్రామంలో సదస్సు నిర్వహించినట్లు, ఈ సదస్సులో 12 దరఖాస్తులు రైతులు చేసుకున్నారని, ఆరు సాదా బైనామాకు సంబంధించినవి, మూడు విరాసత్, రెండు అప్పీలు, ఒకటి పిఓటి కి సంబంధించినదని ఆయన తెలిపారు. రైతులు ఎవరైనా సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ డిప్యూటి తహశీల్దార్ నవాజ్, ఆర్ఐ లు రంజిత్ రెడ్డి, శేఖర్, రాజ్ కిరణ్, రాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వ చర్యలు

## -- కమలాపూర్ లో ఉచిత విత్తనాల పంపిణి

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో వరి, కందుల మేలైన విత్తనాల పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్, వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, డైరెక్టర్లు సముద్రాల కృష్ణ, కిన్నెర కృష్ణమూర్తి పాల్గొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు రూపొందించిన మేలైన విత్తనాలను తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఉచితంగా పంపిణి చేసింది. ఈ సందర్భంగా చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందజేయడం ద్వారా వారి పంట దిగుబడి పెరుగుతుందని, దీంతో రైతుల ఆదాయం కూడా పెరుగుతుందని తెలిపారు.



# గ్రామాల్లో నిర్ణయించిన తేదీల్లో బిల్లులు చెల్లించాలి

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని గ్రామాలకు నిర్ణయించి తేదీల్లో విద్యుత్ బిల్లులు చెల్లించాలని టిజీ ఎన్పిడిసిఎల్ ముత్తారం అడిషనల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలిపారు. ముత్తారం 11, 15, 16, 23, 26, పారుపల్లి 12, 18, అడవి శ్రీరాంపూర్ 13, 20, 25, ఓడేడు 14, 22, 27, కేశనపల్లి 14, 19, 26, దరియాపూర్ 13, 30, హరిపురం 12, 20, పోతారం 11, 21, లక్కారం 15, 22, 27, మైదంబండ 16, 23, 28, మచ్చుపేట 17, 24, 29, సర్వారం 18, 25, ఖమ్మంపల్లి 16, 17, 25, రాంక్రిష్టాపూర్ 13, 20, ఇప్పలపల్లి 14, 21, జిల్లెల్లపల్లి 18, 19, రంగయ్యపల్లి 15, 22, శుక్రవారంపల్లి 23, శుక్రవారంపేట 19, శాలగుండ్లపల్లి 29 తేదీల్లో బిల్లులు తీసుకోబడుతాయని తెలిపారు. విద్యుత్ శాఖ కరెంట్ బిల్లు బక్స్ ఇవ్వడం లేదని, బుక్స్ లేకుంటే ఎప్పుడు పడితే అప్పుడు బిల్లు కట్టరాదని, తాము కూడా తీసుకోవడం అవకాశం ఉండదని, మండల ప్రజలు గ్రామాలకు నిర్ణయించి తేదీల్లో మాత్రమే బిల్లులు కట్టుకోవాలని, ఒక వేళ చెల్లించకపోతే విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. ఆలస్యంగా చెల్లిస్తే 75 రూపాయల అపరాధ రుసుము తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# విద్యారంగ ప్రగతికి బడిబాట కార్యక్రమం

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఐకెపి సభ్యులు, విలేజ్ ఆర్గనైజర్స్, ఆర్గనైజింగ్ అసిస్టెంట్, అంగన్వాడీ టీచర్లు, హాస్టల్ వార్డెన్లు, పంచాయతీ సెక్రటరీలకు ప్రొ. జయశంకర్ బడి బాట కార్యక్రమంపై సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మండల అభివృద్ధి అధికారి గుండె బాబు, మండల తహశీల్దార్ సురేష్, మండల



విద్యాశాఖాధికారి శ్రీధర్ అధ్యక్షత వహించారు. మండల అభివృద్ధి అధికారి బాబు మాట్లాడుతూబడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థుల నమోదు 20 నుండి 25 పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్థిక ప్రకారం ప్రతి విద్యార్థికి ఉచిత విద్య అందించాలని లక్ష్యంగా పెట్టుకోవాలని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో విద్యార్థుల నమోదు కొరకు బడిబాట కార్యక్రమంలో విలేజ్ లెవల్ కమిటీ ఏర్పాటు చేసుకోవాలని, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. బడిబాట కార్యక్రమం జూన్ 6 నుండి జూన్ 9 వరకు జరుగుతుందని, రోజువారీ కార్యక్రమాలు పాఠశాల విద్యాశాఖ వారు విడుదల చేసిన విధంగా జరపాలని తెలిపారు. పాఠశాలల్లో 2025-2026 సంవత్సరానికి పాఠ్యపుస్తకాలు యూనిఫామ్స్ అతి త్వరలో అందుతాయని తెలిపారు. 100 విద్యార్థులు డ్రాప్ లేకుండా ఒక తరగతి నుండి మరొక తరగతిలోకి ట్రాన్స్ఫర్ జరిగేలా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వనరుల కేంద్రం ఎంఐఎస్సిఓ నాగేంద్ర, సిఆర్పిలు సుభాష్, శ్రీనివాస్, కరుణ, ఎస్ఈఆర్పి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ఎలిమిళ్ళ పుల్లయ్య చూపు సజీవం

## -- నేత్రదానంతో ఇద్దరికి చూపు...

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణానికి చెందిన ఎలిమిళ్ళ పుల్లయ్య (86) వృద్ధాప్య కారణాల వలన మృతి చెందడం జరిగింది. వారి కుమారుడైన ఎలిమిళ్ళ రాజేంద్ర ప్రసాద్ సమాచారం మేరకు సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి ఆధ్వర్యంలో కరీంనగర్ ఎల్విపి టెక్నీషియన్ గాజుల సతీష్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ కు పంపడం జరిగింది. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుమారుడు కోడలు ఎలిమిళ్ళ రాజేంద్రప్రసాద్, శ్రీవాణి, ఎలిమిళ్ళ సంపత్ కుమార్, రవళి, కూతుల్లు, అల్లుల్లు కొమురవెల్లి అనురాధ, రాజమౌళి, తాడిశెట్టి శోభారాణి, భర్త కీర్తిశేషులు రాములు కు, సహకరించిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, వంగల రమేష్, చిదురాల శ్రీనివాస్, ముత్యాల జగదీశ్వర్ లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శి వాసు, జిల్లా అధ్యక్షుడు నరహరి, లగిశెట్టి చంద్రమౌళి, బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలి

## - బిఆర్ఎస్ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ

## - వేములవాడలో పార్టీ కార్యకర్తల సమావేశం

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డుల నుంచి బిఆర్ఎస్ నాయకులందరూ సైనికుల్లా పని చేసి మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటి చూపించాలని బిఆర్ఎస్ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనర్సింహా రావు పిలుపునిచ్చారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని వార్డు నాయకులతో ఆయన మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడిచిన బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో చేసిన పనులను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని అన్నారు. ప్రతి వార్డు నుంచి నాయకులందరినీ వారి వార్డు సమస్యలపై మాట్లాడించారు. అనంతరం వారి సలహాలను కూడా తీసుకొని ఏ విధంగా ముందుకు సాగాలో వివరించారు. మొదటి కర్తవ్యంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. సీనియర్ నాయకుల సలహాలు పార్టీకి అవసరమని అన్నారు. త్వరలోనే బూత్ స్థాయి, పట్టణ కమిటీలను ఏర్పాటు చేసుకుందామని అన్నారు. పార్టీ నుంచి వెళ్లిన వారు కూడా సంతోషంగా లేరని, మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చేలా ఉందని గుర్తు చేశారు. స్థానిక సంస్థల్లో బిఆర్ఎస్ బలాన్ని చూపించి మున్సిపల్‌పై బిఆర్ఎస్ జెండా ఎగురవేయాలని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, సీనియర్ నాయకులు పోలాస నరేందర్, నరాల దేవేందర్, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, జోగిని శంకర్, సిరిగిరి చందు, నరాల శేఖర్, గోలి మహేష్, నాయకులు నీలం శేఖర్, కొండ కనకయ్య, కొండ నర్సయ్య, వెంగళ శ్రీకాంత్ గౌడ్, అంజద్ పాషా, చేపూరి రవీందర్, భాస్కర్ రావు, వెంకట్ రెడ్డి, వాసాల శ్రీనివాస్, గుడిసె సదానందం, ముద్రకోల వెంకటేశం, మల్లేశం, సుంకపాక రాజు, జడల చిన్న శ్రీనివాస్, సత్యనారాయణ, ప్రేమ్ చారి, పైడి శ్రీనివాస్, రాంబాబు, పోతు అనిల్ కుమార్, సందీప్, లిక్కిడి మహేందర్, హింగే కుమార్, మధు, దేవరాజు, హరీష్, రాకేష్, దిలీప్, సాయి, పర్వేజ్, అసద్, ఉమర్, రఫీ తదితరులున్నారు.

# అడవీ శ్రీరాంపూర్‌లో రైతులకు అవగాహన సదస్సు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో రామగిరి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు కెవికె హెడ్ డాక్టర్ ఎ.శ్రీనివాస్, డాక్టర్ కె.అర్చన, ఐసిఎఆర్ హైదరాబాద్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ నీరంజన్ మాట్లాడుతూ రైతులు సాధారణంగా ఎప్పుడూ వేసే వరి పంట కాకుండా ఇతర కూరగాయలు, చిరు ధాన్యాలు, పప్పు దినుసుల పంటలు సాగు చేసి రైతులు మంచి లాభాలు అర్జించి ఆర్థికంగా ఎదుగాలని సూచించారు. అనంతరం గ్రామాన్ని మూడు సంవత్సరాలు దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీలేఖ, సెక్రటరీ మల్లేశ్వరీ, విద్యా కమిటీ చైర్మన్ చిగురు స్రవంతి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, సింగల్ విండో డైరెక్టర్ పోతిపెద్ది రమణా రెడ్డి తదితరులున్నారు.